

అనంత జనశక్తి

జనం కోసమే మా అక్షరం

24.11.2026
మంగళవారం| రంగారెడ్డి
సంపుటి : 01 | సంచిక: 145
పేజీలు : 08 | వెల: రూ.5

AJS
అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం

PUBLISHED BY ANANTAPUR, KADAPA, CHITTOR, VISAKHAPATNAM, SRIKAKULAM, EALLURU, TIRUPATHI, ONGOLE, VIJAYAWADA, NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL.

ఎన్విడియా సీఈవోగా జెన్సన్ హువాంగ్ రీఎంట్రీ

- 34 శాతం ఎగసిన షేర్లు
- బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో
- స్వాగతించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



న్యూఢిల్లీ, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

ప్రపంచ ప్రఖ్యాత కృత్రిమ మేధ (ఏఐ) చిప్‌ల తయారీ సంస్థ ఎన్విడియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 5లో..

మోదీతో నేపాల్ ప్రధాని బాలేన్ షా భేటీ

- రూ.15 వేల కోట్ల భారీ సాయం ప్రకటించిన భారత్
- తొలిసారి ద్వైపాక్షిక పర్యటన
- ఇరు దేశాల మధ్య 8 ఒప్పందాలపై సంతకాలు

5లో..



న్యూఢిల్లీ, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

తొలిసారి భారత్ పర్యటనకు వచ్చిన నేపాల్ ప్రధాన మంత్రి బాలేంద్ర షా (బాలెన్ షా).. ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీ లో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాలతో ధ్వంసమైన నేపాల్‌కు భారత్ తరపున భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. ఆకస్మిక వరదలతో దెబ్బతిన్న నేపాల్ పునర్నిర్మాణం కోసం రూ.24,000 కోట్ల నేపాలీ రూపాయల (సుమారు రూ. 15,000 కోట్లు) ప్యాకేజీని అందజేయనున్నట్లు మోదీ తెలిపారు. ఈ సాయం ఆ దేశ పునరుద్ధరణ ప్రయత్నాలకు ఊతమివ్వనుంది. దేశాభివృద్ధి పట్ల 35 ఏళ్ల షాకు ఉన్న దార్శనికతను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఆ నేపాల్ కొత్త తరం ఆశలు, ఆకాంక్షలకు అద్దం పడుతోందని అన్నారు.

రాబిన్‌హుడ్, బాహుబలిలా వ్యవహరించొద్దు

- బిహార్ జడ్జికి సుప్రీం చురకలు
- ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్న కారణంతో
- ఎస్పీని దోషిగా తేల్చి జరిమానా విధించిన బిహార్ సెషన్స్ జడ్జి
- జడ్జి తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం

2లో..



రాష్ట్ర నీటి హక్కులను దెబ్బతీసింది బీఆర్ఎస్

- సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్లు
- నదీ జలాలపై బీఆర్ఎస్‌ది అసత్య ప్రచారం.
- పల్నాడు ప్రాజెక్టుపై కేసీఆర్ మౌనం వహించారు.
- పోతిరెడ్డిపాడుకు హరీశ్ సహకరించారు.
- హరీశ్ రాజకీయ గురువు వైఎస్ఆరే.
- తెలంగాణ నీటి హక్కులను కేసీఆర్ తాకట్టు పెట్టారు.
- 512 టీఎంసీలు ఏపీకి ఇచ్చేందుకు కేసీఆర్ అంగీకరించారు.
- ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకుంటాం.
- బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులు పూర్తి కాలేదు.



హైదరాబాద్, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

నదీ జలాల విషయంలో బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా అసత్యాలు ప్రచారం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. అసత్యాలు, అర్ధసత్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆ పార్టీ నేతలు బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అన్ని ఆధారాలతో బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారాన్ని ఎండగడతామన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2లో..

పల్నాడు వాటర్ గ్రిడ్‌పై కేసీఆర్ నోరు మెదపలేదు

"పల్నాడు వాటర్ గ్రిడ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోలేదని ప్రచారం చేస్తున్నారు. దానిని కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే 2022లోనే జగన్ ప్రారంభించారు. రూ.1,200 కోట్ల అంచనా వ్యయంతో జల్‌జీవన్ మిషన్ కింద ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తూ జగన్ జీవో ఇచ్చారు. పల్నాడు వాటర్ గ్రిడ్‌పై కేసీఆర్ ఒక్కసారి కూడా నోరు మెదపలేదు. కేంద్రం సాయం చేస్తున్నా నోరెత్తలేదు. 2024లోపు ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని జగన్ జీవో ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ అంశం మా దృష్టికి రాగానే కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లాం. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్రానికి కూడా ఫిర్యాదు చేశారు.

హరీశ్‌రావుకి అసలు గురువు వైఎస్ఆర్

వైఎస్ఆర్ హయాంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడుకు అనుమతులు ఇచ్చారని సిద్దిపేటలో నేను ఆరోపించాను. నా ఆరోపణపై హరీశ్‌రావు స్పందిస్తూ తాను రాజీనామా చేశాక అనుమతులు ఇచ్చారని చెప్పారు. 2005 సెప్టెంబర్‌లో జీవో 170 వచ్చేటప్పటికి తాను మంత్రిగా లేరని హరీశ్ అంటున్నారు. 2005 మార్చిలో పెట్టిన బడ్జెట్‌లోనే పోతిరెడ్డిపాడుకు నిధులు కేటాయించారు. క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాతే బడ్జెట్‌లో పెడతారు. 2005 బడ్జెట్ ఆమోదం పొందేనాటికి హరీశ్‌తోపాటు ఐదుగురు బీఆర్ఎస్ (అప్పటి తెరాస) నేతలు మంత్రులుగా ఉన్నారు. మంత్రులుగా మీరే బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు కదా. హరీశ్‌రావుకు అసలైన గురువు కేసీఆర్ కాదు.. వైఎస్ఆర్. వార్డు మెంబర్‌గా కూడా లేని హరీశ్‌ను వైఎస్ఆర్ మంత్రిని చేశారు. అందుకు గురుదక్షిణగా పోతిరెడ్డిపాడుకు హరీశ్‌రావు అనుమతులిచ్చారు.

గెలిచినా, ఓడినా ఎన్నికల లెక్కలు ఇవ్వాల్సిందే..

- అభ్యర్థులకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ కీలక ఆదేశాలు
- ఖర్చుల వివరాలను డిసెంబర్ 18వ తేదీలోగా ఇవ్వాలి
- గడువులోగా లెక్కలు అందించని వారిపై
- కఠిన చర్యలు తప్పవని కూడా వార్నింగ్

5లో..



సీఎం నిర్లక్ష్యంతోనే కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతోంది

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత
- రాజమండ్రిలో కల్వకుంట్ల కవిత పర్యటన
- అనుమతులు లేనప్పటికీ కృష్ణా జలాల తరలింపు
- చట్టబద్ధమైన పద్ధతిలో నీటి పంపకాలు జరగాలి

5లో..



ఇంట్లో వాళ్లకే న్యాయం చేయలేదు

- రాష్ట్ర ప్రజలకేం చేస్తావ్ జగన్
- తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు
- తెదేపాపై బురద జల్లడం తగదు

అమరావతి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

సొంత తల్లికి, చెల్లికే న్యాయం చేయలేని వైకాపా అధ్యక్షుడు జగన్ రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కుటుంబ వివాదాలను పరిష్కరించుకోలేక.. తెదేపాపై బురద జల్లడం తగదని ధ్వజమెత్తారు. మహిళా గౌరవం గురించి రాజకీయ వేదికలపై మాట్లాడే జగన్.. ఆచరణలో మాత్రం తల్లిని, చెల్లిని రోడ్డున పడేశారని విమర్శించారు. వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలను రాజకీయాలకు వాడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ఆస్తి వివాదాల కోసం సొంత కుటుంబ సభ్యులనే బయటకు నెట్టేయడం జగన్ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. తల్లి, చెల్లి రోడ్డుపై బాధపడుతుంటే సీసీ కెమెరాల్లో చూస్తూ ఆనందిస్తున్నారని దుయ్యబట్టారు.

హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం షాక్

ఐఆర్ఎఫ్‌సీ రుణం సంగతి తెలియదన్న అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

హైదరాబాద్ మెట్రో ఫేస్-2పై కేంద్రం మాటమార్చింది. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. మెట్రో రెండోదశకు ఐఆర్ఎఫ్‌సీ ఇస్తానన్న రుణం సంగతి తనకు తెలియదని తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేస్-2 రుణాల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. పలుసార్లు అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి మెమోరాండంలు అందజేసిన విషయం తెలిసిందే. 2లో..

పశ్చిమ బెంగాల్ పేరు మార్పు

ఇకపై "పశ్చిమ బంగా"



5లో..

యూట్యూబర్ ధ్రువ్ రాఠీకి షాక్

- అరెస్ట్ వారెంట్ జారీ చేసిన ఢిల్లీ కోర్టు!
- నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ
- క్రిమినల్ పరువు నష్టం కేసులో చర్యలు

2లో..

మారిటైం, ఇండస్ట్రియల్ గేట్ వేగా ఏపీ

- ఆగ్నేయాసియా దేశాలతో
- బలమైన భాగస్వామ్యాలు కోరుకుంటున్నాం
- మంత్రి నారా లోకేశ్ వెల్లడి
- నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు
- ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి



అమరావతి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ సముద్ర వాణిజ్యం, పరిశ్రమలకు కీలక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. మారిటైం రంగంలో ఆగ్నేయాసియా (ఆసియాన్) దేశాలతో బలమైన, శాశ్వత భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రం కోరుకుంటోందన్నారు. 2లో..

హే రామ్.. ఆలయాలను కాపాడండి

- చంద్రబాబు పాలనలో విధ్వంసం
- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- గతంలో జరిగిన ఆలయాల తొలగింపులను ప్రస్తావిస్తూ
- చంద్రబాబు ప్రభుత్వ తీరును ప్రశ్నించారు

2లో..



అమరావతి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాల కూల్చివేత వ్యవహారం మరోసారి రాజకీయ వివాదానికి దారితీసింది. అంజనేయపురంలో శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఆలయాల విధ్వంస పరంపర కొనసాగుతోందని ఆయన ఆరోపించారు.



హైదరాబాద్ మెట్రోకు

కేంద్ర ప్రభుత్వం షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

హైదరాబాద్ మెట్రో రెండోదశకు అనుమతులు, నిధులు ఇవ్వాలంటూ అశ్వినీ వైష్ణవ్‌ను కిషన్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి మరీ విజ్ఞప్తి చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నిధుల వ్యవహారంలో అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి కలిశారు. అయితే ఈరోజు (సోమవారం) మీడియాతో జరిగిన ఇష్టాగోష్టిలో... హైదరాబాద్ మెట్రో, ఐఆర్ఎఫ్‌సీ ఆర్థిక సహకారం విషయాలేవి తనకు తెలియదని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

వచ్చే ఏడాది మే లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ జరుగుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ట్రాక్, విద్యుదీకరణ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బులెట్ రైలు కోచ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. బులెట్ ట్రైన్ 250 కి.మీ వేగంతో నడవనుందన్నారు. అహ్మదాబాద్, ముంబై మధ్య బులెట్ ట్రైన్ కారిడార్ నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ఈ కారిడార్‌లో సూరత్, బిలిమోరా సెక్షన్‌లో 50 కిలోమీటర్ల మేర రైలు కారిడార్ పూర్తైనట్లు తెలిపారు. ఇదే వేగంతో అన్ని సెక్షన్‌లలో పనులు వేగంగా పూర్తి చేయనున్నామని చెప్పారు. 2029 నాటికి బులెట్ ట్రైన్ ఢానే వరకు చేరుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

రాబిన్‌హుడ్, బాహుబలిలా వ్యవహరించొద్దు

న్యూఢిల్లీ, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయలేదన్న కారణంతో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) ని దోషిగా తేల్చి జరిమానా విధించిన బిహార్ సెషన్స్ జడ్జి తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయమూర్తులు తమ పరిధులు, అధికారాలను తెలుసుకుని నడుచుకోవాలి తప్ప 'రాబిన్‌హుడ్', 'బాహుబలి'లా ప్రవర్తించకూడదని ఘాటుగా హెచ్చరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

"ఇక సాహసాలు చాలు. నేషనల్ జ్యుడీషియల్ అకాడమీకి వెళ్లి శిక్షణ తీసుకోండి. మీరు రాబిన్‌హుడ్ కావాల్సిన అవసరం లేదు.. బాహుబలి కావాలనుకుంటున్నారా? ఒక న్యాయమూర్తిగా మీ పరిమితులు, అధికార పరిధి ఏమిటో ముందుగా అర్థం చేసుకోండి" అని సెషన్స్ జడ్జి అనిల్ కుమార్‌ను ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది.

చట్టంపై అవగాహన ఇదేనా? సుప్రీం ధర్మాసనం విస్మయం

ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న ఆదేశాలను ఒక అధికారి పాటించకపోతే, దానిని 'కోర్టు కళ్లెదుట జరిగిన నేరం' (అఫెన్స్ కమిటెడ్ ఇన్ ది ఫేస్ ఆఫ్ ది కోర్టు)గా పరిగణించడంపై సుప్రీంకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. "కోర్టు ఎదుట జరిగే ఉల్లంఘన లేదా నేరానికి సంబంధించిన చట్టాన్ని మీరు అర్థం చేసుకున్న తీరు మమ్మల్ని నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. ముందుగా మీరు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 384, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ)లోని సెక్షన్ 345 పరిధిని తెలుసుకోవాలి" అని ధర్మాసనం హితవు పలికింది.

కోర్టు గదిలో ఎవరినైనా చెంపదెబ్బ కొట్టడం, న్యాయ స్థానాన్ని దూషించడం లేదా బయటకు వెళ్లాలని ఆదేశించినా వెళ్లకపోవడం వంటి చర్యలు మాత్రమే 'కోర్టు ఎదుట జరిగిన నేరం' కిందకు వస్తాయని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేతప్ప, కోర్టు చెప్పినా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం ఆ కేటగిరీలోకి రాదని తేల్చి చెప్పింది. "ఒక వ్యక్తిని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మేం ఆదేశించినప్పుడు, అతను అలా చేయకపోతే అది కోర్టు ఎదుట చేసిన నేరం అనిపించుకోదు" అని పేర్కొన్న ధర్మాసనం.. సదరు న్యాయాధికారికి చట్టంపై ఉన్న అవగాహన విస్మయకరంగా ఉందని వ్యాఖ్యానించింది.

అసలు వివాదం ఏమిటంటే..

బిహార్‌లోని రోహ్‌తాస్ ఎస్పీపై సెషన్స్ జడ్జి అనిల్ కుమార్ చేపట్టిన చర్యలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. తన ఆదేశాలను అమలు చేయడంలో పదేపదే జాప్యం చేస్తున్నారంటూ ఎస్పీకి జడ్జి సమన్లు జారీ చేశారు. ఆదేశాల ఉల్లంఘనను కోర్టు ఎదుట జరిగిన నేరంగా పరిగణించి, ఎస్పీని దోషిగా నిర్ధారిస్తూ రూ. లక్ష జరిమానా విధించారు.

ఓ క్రిమినల్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సెషన్స్ కోర్టు 2025 సెప్టెంబర్‌లో ఆదేశాలు ఇచ్చింది. అయితే పోలీసులు దాదాపు 10 నెలల తర్వాత, 2026 జులైలో ఆ ఆదేశాలను అమలు చేశారు. వివరణ కోరినప్పుడు ఆలస్యంగా స్పందించడం, ఎస్పీపై క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ ఇచ్చిన నివేదికపై స్టేటస్ రిపోర్ట్ సమర్పించకపోవడం వంటి అంశాలను కూడా జడ్జి పరిగణనలోకి తీసుకున్నారు.

మరోవైపు, ఎఫ్ఐఆర్ నమోదు ఆదేశాలతో కూడిన ప్రధాన తీర్పుపై అప్పటికే పాట్నా హైకోర్టులో అప్పీల్ పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న పాట్నా హైకోర్టు స్పందిస్తూ.. ఇది 'విచిత్రమైన', 'గతంలో ఎన్నడూ చూడని' పరిస్థితి అని పేర్కొంది. ప్రధాన తీర్పుపై అప్పీల్ పెండింగ్‌లో ఉన్నందున సెషన్స్ జడ్జి 'ప్రక్రియాపరమైన సమగ్రత'ను పాటించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఎస్పీపై నమోదు చేసిన క్రిమినల్ ప్రొసీడింగ్స్ పూర్తి రికార్డులను తెప్పించుకోవడంతో పాటు, నవంబర్ 25న జరగనున్న తదుపరి విచారణ వరకు ఈ విషయంలో తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఈ అక్టోబర్ 8 నాటి ఉత్తర్వులను సవాలు చేస్తూ అనిల్ కుమార్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

న్యాయం చేయాలన్న తపన ఉన్నా.. పరిధి దాటకూడదు

కోర్టు ఆదేశాలను అమలు చేయించి బాధితులకు న్యాయం చేయాలన్నసదరు న్యాయాధికారి ఉద్దేశాన్ని సుప్రీంకోర్టు గుర్తించింది. అయినప్పటికీ, చట్టం నిర్దేశించిన ప్రక్రియను పక్కనపెట్టడానికి అది కారణం కాకూడదని స్పష్టం చేసింది. "మీ భావాలను మేం అర్థం చేసుకుంటున్నాం. న్యాయం చేయడానికి మీరు చేసిన ప్రయత్నాన్ని అభినందిస్తున్నాం. కానీ, మనమంతా కొన్ని ప్రక్రియాపరమైన నిబంధనలు, క్రమశిక్షణకు లోబడి పనిచేయాల్సి ఉంటుందన్న విషయాన్ని మర్చిపోకూడదు" అని అనిల్ కుమార్ తరఫు న్యాయవాదికి ధర్మాసనం స్పష్టం చేసింది.



పరిపాలనాపరమైన హోదాలో తనిఖీ న్యాయమూర్తి (ఇన్‌స్పెక్టింగ్ జడ్జి) తనకు సమన్లు జారీ చేయడంపై అనిల్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేయడాన్నికూడా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జిల్లా మేజిస్ట్రేట్ (డీఎం), ఎస్పీలను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించి, వారు రాకపోవడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించినప్పుడు మీరు మీ పరిధిలోనే వ్యవహరించారా అని నిలదీసింది. "ఈ అధికారాన్ని వినియోగించేటప్పుడు మీరు మీ పరిధిలోనే ఉన్నారా?" అని ధర్మాసనం ప్రశ్నించింది. ఎస్పీ ప్రవర్తన క్రిమినల్ కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని భావిస్తే, ఆ విషయాన్ని హైకోర్టుకే పదిలేయాల్సిందని పేర్కొంది.

న్యాయాధికారులు తమ అధికార పరిధులపై స్పృహతో ఉండాలని, చట్టం అనుమతించిన దానికంటే ఎక్కువ అధికారాలను ఆపాదించుకోకూడదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. నేషనల్ జ్యుడీషియల్ అకాడమీలో పునశ్చరణ శిక్షణ (రిఫ్రెషర్ ట్రైనింగ్) తీసుకోవాలని సూచిస్తూ ఈ పిటిషన్‌పై విచారణను ముగించింది. అదే సమయంలో అనిల్ కుమార్ ఇచ్చే వివరణను, ఆయన సమర్పించే క్షమాపణను 'సానుభూతితో' పరిశీలించాలని పాట్నా హైకోర్టును సుప్రీంకోర్టు కోరింది.

రాష్ట్ర నీటి హక్కులను దెబతీసింది బీఆర్ఎస్



(మొదటి పేజీ తరువాయి)

2005లో కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా నాయిని నర్సింహారెడ్డి ఉన్నారు. 2005లో హరీశ్ మంత్రి కాగానే.. హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల నీటి తరలింపునకు అనుమతిచ్చారు. వైఎస్ నీళ్లు తరలించుకుపోతుంటే.. హారతులిచ్చింది హరీశ్‌రావే కదా. తెలంగాణ నీటి హక్కులకు సమాధి కట్టింది కేసీఆర్, హరీశ్‌రావే. 811 టీఎంసీలు ఉన్న కృష్ణా జలాల్లో పరివాహక ప్రాంతం ఆధారంగా వాటాలు పంపిణీ జరిగితే మనకు 575 టీఎంసీలు రావాలి. 26 జూన్ 2015న కేంద్ర జలశక్తి ఆధ్వర్యంలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. నాడు ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలు అని కేసీఆర్ సంతకాలు చేశారు. నాడు సంతకం చేసి.. రాష్ట్ర నీటి హక్కులపై కేసీఆర్ మరణశాసనం రాశారు. 2020 జనవరి 29న ఏపీకి శాశ్వతంగా 512 టీఎంసీలు వెళ్లేలా సంతకం చేయించారు.

ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకుంటాం

బీఆర్ఎస్ ట్రాప్‌లో మేం పడలేదు. 20 ఏళ్ల వివాదానికి తెరదించేందుకు కృషి చేస్తున్నాం. చట్టబద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులను అడ్డుకుంటాం.ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రధానిని రెండుసార్లు కలిశాం. కేసీఆర్ అవినీతిని గుర్తించి.. ప్రజలు ఆయన్ని ఇంట్లో కూర్చోబెట్టారు. పదేళ్ల పాలనలో కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టులకు కేసీఆర్ కేవలం రూ.11,255 కోట్లు ఖర్చు చేశారు. భూ నిర్వాసితుల కోసం కేసీఆర్ రూ.3,315 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మేం మూడేళ్లలో రూ.6,767 కోట్లు ఖర్చు చేశాం. ప్రాజెక్టులు పూర్తికావడం కేసీఆర్‌కు ఇష్టం లేదు. భూసేకరణపై కేసీఆర్ ఏనాడూ దృష్టి పెట్టలేదు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా గ్రామాలను తరలించగలరా? పదేళ్లలో మరో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే.. చాలా ప్రాజెక్టులు పూర్తయ్యేవి. ఏ ప్రాజెక్టూ పూర్తి చేయకపోవడం వల్లే ఏపీ నీళ్లు తరలించుకుపోతోంది'' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

యూట్యూబర్ ధ్రువ్ రాఠీకి షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీపై ఢిల్లీ కోర్ట్ నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. 2018లో నమోదైన క్రిమినల్ పరువు నష్టం కేసులో ఆయనకు ఈ వారెంట్ జారీ చేశారు. బీజేపీకి మద్దతుగా ఉన్న 'ఐ సపోర్ట్ నరేంద్రమోడీ' ఫేస్‌బుక్ పేజ్ వ్యవస్థాపకుడు వికాస్ పాండే దాఖలు చేసిన ఫిర్యాదుపై విచారణ జరిపిన అనంతరం కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. సాకేత్ కోర్టులో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ అనమ్ రయీస్ ఖాన్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జర్మనీలో ఉంటున్న ధ్రువ్ రాఠీ గతంలో కోర్టు సమన్లు, రెండుసార్లు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. అయినప్పటికీ కోర్టుకు హాజరుకావడంలో సమస్యలు ఎదురుకావడం, వారెంట్లు అందచేయడంలో ఇబ్బందులు తలెత్తడంతో తాజాగా మరోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

ధ్రువ్ రాఠీ యూట్యూబ్ వీడియో ''బీజేపీ ఐటీ సెట్ పార్ట్ 2'' లో తనపై తప్పుడు, పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేశారని వికాస్ పాండే ఫిర్యాదు చేశారు. ఈ వీడియో వల్ల తన పరువుకు నష్టం కలిగిందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో తదుపరి విచారణను 2026 డిసెంబర్ 3వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

సీజేపీ ఉద్యమం సమయంలో ధ్రువ్ రాఠీ అరెస్ట్..

కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ధ్రువ్ రాఠీ అక్టోబర్‌లో భారత్ వచ్చారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఈ పార్టీ ఆందోళనలు చేపట్టింది. అక్టోబర్ 8న బెంగళూరులో జరిగిన నిరసనలో ధ్రువ్ రాఠీ పాల్గొన్నారు. అనంతరం అక్టోబర్ 10న ఢిల్లీలో జరగాల్సిన 'జంతర్ మంతర్ 2.0' నిరసనకు ముందు గురుగ్రామ్‌లోని సెక్టార్ 56లో ఉన్న ఆయన నివాసం నుంచి ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దీని తర్వాత అక్టోబర్ 11 తెల్లవారుజామున 3 గంటల సమయంలో ధ్రువ్ రాఠీని విడుదల చేశారు. ఆ తర్వాత తనను అరెస్ట్ చేయలేదని, కిడ్నాప్ చేశారని ఆరోపించారు. అక్టోబర్ 10 ఉదయం సుమారు 7 గంటల సమయంలో సాధారణ దుస్తుల్లో ఉన్న 20 మంది వ్యక్తులు తన ఇంట్లోకి ప్రవేశించారని, తాను నిద్రపోతుండగానే అక్కడి నుంచి తీసుకెళ్లారని ధ్రువ్ రాఠీ చెప్పారు. తనను అనేక పోలీస్ స్టేషన్లు తిప్పారని, 20 గంటలకు పైగా తన ఫోన్ ఉపయోగించేందుకు అనుమతి ఇవ్వలేదని, తన లాయర్‌తో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.

మారిటైం, ఇండస్ట్రియల్ గేట్ వేగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

సముద్ర అనుసంధానం, సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారానికి ఏపీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో ఇండియా ఫౌండేషన్, భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించిన ఏషియన్-ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటాతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్, ఆగ్నేయాసియా దేశాల మధ్య శతాబ్దాల చరిత్ర కలిగిన సముద్ర వాణిజ్య సంబంధాలను ఆధునిక సాంకేతికత, పెట్టుబడులు, పరిశ్రమల ద్వారా మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సముద్ర ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక ప్రాధాన్యత

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం మారిటైం ఎకానమీకి అధిక ప్రాధాన్యత ఇస్తోందని లోకేష్ తెలిపారు. సాగరమాల, మారిటైమ్ ఇండియా విజన్ 2030, మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 వంటి కార్యక్రమాల ద్వారా పోర్టులు, నౌకా నిర్మాణం, సరుకు రవాణా, లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. భారత నౌకా నిర్మాణం, సముద్ర రంగాన్ని బలోపేతం చేసేందుకు సుమారు రూ.70 వేల కోట్ల ప్యాకేజీకి కేంద్రం ఆమోదం తెలిపిందని, ఇందులో రూ.25 వేల కోట్ల మారిటైం డెవలప్‌మెంట్ ఫండ్ కూడా ఉందని పేర్కొన్నారు. భారతదేశ వాణిజ్యంలో సుమారు 95 శాతం సరుకు రవాణా సముద్ర మార్గాల ద్వారానే జరుగుతోందని, అందువల్ల ఆధునిక పోర్టులు, నౌకాయాన మౌలిక సదుపాయాలు ఆర్థికాభివృద్ధికి కీలకమని చెప్పారు. ప్రతి కొత్త పోర్టు పరిశ్రమలు, వ్యాపారాలు, యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని వివరించారు.

1,053 కిలోమీటర్ల తీర ప్రాంతం.. ఏపీకి ప్రత్యేక అవకాశం

ఆంధ్రప్రదేశ్‌కు సుమారు 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని ప్రధాన మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు రికార్డు స్థాయిలో 91.17 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించిందని, దాదాపు 10 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడల్లో నాలుగు కొత్త పోర్టుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పోర్టులు రాష్ట్రంతో పాటు పొరుగు ప్రాంతాల పరిశ్రమలకు రవాణా, సరుకు ఎగుమతి సదుపాయాలను మెరుగుపరుస్తాయని వివరించారు. దుగరాజపట్నంలో సుమారు రూ.30 వేల కోట్ల పెట్టుబడితో భారీ షిప్‌బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. ఇటీవల విశాఖలో పోర్టుల విస్తరణ, లాజిస్టిక్స్, ప్రత్యేక టెర్మినల్స్, షిప్ రిపేర్లకు సంబంధించి సుమారు రూ.7,500 కోట్ల విలువైన ఐదు మారిటైం అవగాహన ఒప్పందాలు కుదిరాయని వెల్లడించారు.

డిజిటల్ కనెక్టివిటీ హబ్‌గా విశాఖ

సముద్ర ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ అనుసంధానం కీలక పాత్ర పోషిస్తోందని లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ డిజిటల్ కనెక్టివిటీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నగరంలో గిగావాట్ స్థాయి ఏఐ హబ్, డేటా సెంటర్లు, అంతర్జాతీయ సముద్రగర్భ కేబుల్ వ్యవస్థల ఏర్పాటుకు గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని ప్రకటించిందని వివరించారు. మూడు అంతర్జాతీయ సముద్రగర్భ కేబుళ్లు విశాఖలో ల్యాండ్ కానున్నాయని తెలిపారు. రుషికొండలో సిఫీ సంస్థ అభివృద్ధి చేస్తున్న విశాఖ తొలి ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తన విద్యార్థి దశలో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ మీదుగా ప్రయాణించిన అనుభవాన్ని పంచుకున్నారని లోకేష్ ప్రస్తావించారు. అప్పటి ప్రశాంతమైన తీర నగరం నేడు అంతర్జాతీయ ఏఐ హబ్‌గా ఎదిగే దిశగా సాగుతోందని పేర్కొన్నారు.

స్మార్ట్ పోర్టులు.. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రోత్సాహం

పోర్టుల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ సాంకేతికతను వినియోగించడం ద్వారా సరుకు రవాణాలో జాప్యాన్ని తగ్గించవచ్చని, భద్రతను మెరుగుపరచవచ్చని మంత్రి తెలిపారు. స్మార్ట్ పోర్టులు, ఏఐ ఆధారిత లాజిస్టిక్స్, ఓషన్ రోబోటిక్స్ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. శ్రీసిటీ, తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, విశాఖ సమీపంలోని తర్లువాడలో ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు వివరించారు. బలమైన పోర్టులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, తయారీ రంగం కలిసివస్తే ఆసియాన్ సరఫరా వ్యవస్థల్లో ఏపీ కీలక భాగస్వామిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రీన్ ఎనర్జీలో ఏపీని సౌదీ అరేబియాగా తీర్చిదిద్దుతాం

స్వచ్ఛ ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు అపారమైన అవకాశాలు ఉన్నాయని నారా లోకేష్ తెలిపారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తితో పాటు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియం ఎగుమతుల్లో రాష్ట్రాన్ని కీలక కేంద్రంగా మార్చాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని మరో సౌదీ అరేబియాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కాకినాడలో ఏఎం గ్రీన్ సంస్థ ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత ఏటా సుమారు 70 వేల టన్నుల గ్రీన్ అమ్మోనియంను జపాన్‌కు చెందిన జెరా సంస్థకు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదిరిందని వివరించారు. గ్రీన్ ఫ్యూయల్స్, పర్యావరణహిత నౌకాయానం, సుస్థిర పోర్టుల అభివృద్ధిలో ఆసియాన్ దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

2028 నాటికి 5 వేల మంది మారిటైం నిపుణులకు శిక్షణ

పెట్టుబడులతో పాటు యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ చెప్పారు. 2028 నాటికి 5 వేల మంది మారిటైం రంగ నిపుణులకు శిక్షణ ఇవ్వాలని ఏపీ మారిటైం పాలసీ లక్ష్యంగా నిర్దేశించిందని తెలిపారు. షిప్ బిల్టింగ్, మెరైన్ ఇంజనీరింగ్, లాజిస్టిక్స్, మారిటైం టెక్నాలజీ రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఐటీఐలు, ఆంధ్రా యూనివర్సిటీ సహా విద్యాసంస్థలను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. జువ్వలదిన్నె వద్ద మానవరహిత సముద్ర వ్యవస్థల అభివృద్ధికి సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థతో కలిసి పనిచేస్తున్నామని వెల్లడించారు. ఐఐటీ తిరుపతి, ఆంధ్రా యూనివర్సిటీ భాగస్వామ్యంతో అక్కడ నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సంస్థను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సాంకేతికతలు సముద్ర భద్రత, పోర్టుల రక్షణతో పాటు మత్స్యకారులకు కూడా ఉపయోగపడతాయని వివరించారు.

ఆసియాన్ దేశాలతో నాలుగు రంగాల్లో భాగస్వామ్యం భారత్, ఆసియాన్ దేశాల మధ్య ఉన్న చారిత్రక, ఆర్థిక సంబంధాలను మరిన్ని వ్యాపార, సాంకేతిక భాగస్వామ్యాలుగా మార్చుకోవాల్సిన సమయం వచ్చిందని లోకేష్ అన్నారు. ముఖ్యంగా నాలుగు రంగాల్లో కలిసి పనిచేయడానికి ఏపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇక, ఆసియాన్ దేశాల వ్యాపార ప్రముఖులు, పరిశోధకులు, ప్రతినిధులు ఏపీకి వచ్చి పోర్టులు, పరిశ్రమలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించాలని ఆహ్వానించారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. వేగవంతమైన నిర్ణయాలు, సమన్వయం, పెట్టుబడి ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో వాస్తవ ప్రాజెక్టులుగా మార్చడంపై దృష్టి పెట్టామని చెప్పారు. సాంకేతికత, పెట్టుబడులు, వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే భాగస్వాములతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. కేవలం సమావేశాలు, ఒప్పందాలకే భాగస్వామ్యాలను పరిమితం చేయకుండా.. కలిసి గొప్ప ప్రాజెక్టులను నిర్మించాలని పిలుపునిచ్చారు.

భారత్, ఆసియాన్ దేశాలకు విశాఖ ముఖద్వారం కావాలి

బంగాళాఖాతం శతాబ్దాలుగా భారత్, ఆగ్నేయాసియా దేశాలను అనుసంధానిస్తోందని లోకేష్ పేర్కొన్నారు. గతంలో సముద్ర మార్గాలు నాగరికతలను కలిపితే.. ఇప్పుడు అవే మార్గాలు వాణిజ్యం, సాంకేతికత, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు వేదికలుగా మారనున్నాయని చెప్పారు. విశాఖపట్నం కేవలం పోర్టు నగరంగా కాకుండా తూర్పు దేశాలకు భారతదేశ ముఖద్వారంగా ఎదుగుతోందని తెలిపారు. ఆసియాన్ దేశాలతో బలమైన, శాశ్వత భాగస్వామ్యాలను నిర్మించుకోవడానికి ఏపీ ఎదురుచూస్తోందన్నారు. బంగాళాఖాతాన్ని ఉమ్మడి సముద్రంగానే కాకుండా భారత్, ఆసియాన్ దేశాలకు ఉమ్మడి అవకాశాల వేదికగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కాగా, ఈ కార్యక్రమంలో ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ మాధవ్, విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటా, భారత నావికాదళ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, మాజీ నావికాదళ అధిపతి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠీతో పాటు వివిధ దేశాల రాయబారులు, ఆసియాన్ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాట్సాప్ వెబ్ లాగౌట్ చేయండి మీ అకౌంట్ హ్యాకర్ల చేతికి చిక్కొచ్చు

- కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక
- ఇది అంత సురక్షితం కాదని వెల్లడి
- తప్పనిసరిగా లాగౌట్ చేయాలన్న కేంద్ర హోం శాఖ

ఆఫీసు కంప్యూటర్లు లేదా ఇతరులు వాడే సిస్టమ్స్‌లో వాట్సాప్ వెబ్ లాగిన్ అయి, లాగౌట్ చేయడం మర్చిపోతున్నారా? అయితే తస్మాత్ జాగ్రత్త. మీ అకౌంట్ హ్యాకింగ్ గురయి... మీ వ్యక్తిగత సందేశాలు, కాంటాక్ట్‌లు, గ్రూప్ చాట్‌లు బహిర్గతమయ్యే అవకాశం ఉందని కేంద్రం జారీచేసిన అడ్వైజరీ హెచ్చరించింది. కేంద్ర హోం శాఖ పరిధిలోని నేషనల్ సైబర్ క్రైమ్ థ్రెట్ అనలిటిక్స్ యూనిట్ ఈ మేరకు హెచ్చరిక జారీ చేసింది.

కొన్ని పరిస్థితుల్లో, యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్

మతాచారాలపై ఆరెస్సెస్, భాజపాలకు
అవగాహన లేదు: రాహుల్

భాజపా, ఆరెస్సెస్‌లకు మన ఆధ్యాత్మిక, మతపరమైన సంప్రదాయాలపై ఏమాత్రం అవగాహన లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. అవి రెండూ ''మోటైన, అత్యాశ ఉన్న, కులతత్వ పురుషాహంకారుల''తో కూడుకున్నవని విరుచుకుపడ్డారు. శివపార్వతులు అర్ధనారీశ్వరులుగా కనిపించే చిత్రాన్ని జతపరిచి ఆదివారం ఆయన 'ఎక్స్'లో ఈ విమర్శలు చేశారు. భోజన సమయంలో తన తల్లి సోనియా గాంధీ అప్పుడప్పుడూ తన తండ్రి రాజీవ్ గాంధీ ఒడిలో కూర్చునే వారని ఇటీవల రాహుల్ చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై భాజపా విమర్శలు చేసింది. ఆ నేపథ్యంలో రాహుల్ స్పందించారు. భారత ఆధ్యాత్మిక, మతాచారాలపై లోతుల్లోకి వెళ్తున్న కొద్దీ స్పష్టత వస్తుందని పేర్కొన్నారు.

రాహుల్ తీరు విసుగెత్తిన పిల్లిలా ఉంది: కంగన

విసుగెత్తిన పిల్లి స్తంభానికి గోక్కొన్న తీరులో రాహుల్‌గాంధీ వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ కంగనా రనౌత్ విమర్శించారు. తాజ్‌మహల్ సందర్శన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. భాజపాలో పురుషాధిక్యం ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లుకోసం ఎందుకు పోరాడుతుందని ప్రశ్నించారు.



కాంగ్రెస్సే మహిళా వ్యతిరేక పార్టీ అని స్పష్టంచేశారు.

యూపీలో సమర సన్నాహం



- భాజపా 'ట్రిపుల్ ఎస్ మిషన్'
- 3 అంశాలపై ప్రత్యేక దృష్టి

- నేటి నుంచి విపక్షంలోనూ సమాలోచనలు

దేశంలో జనాభాపరంగా అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనుండటంతో అధికార, విపక్షాలు సన్నాహక కసరత్తుకు శ్రీకారం చుడుతున్నాయి. 'ట్రిపుల్ ఎస్ మిషన్'ను భాజపా సిద్ధం చేస్తోంది. సంఘటన్, సర్కార్, సహయోగి దళ్ అంటూ ఒక ముసాయిదాను తయారు చేసింది. శాంతిభద్రతలు, మహిళా రక్షణ, అభివృద్ధి పనులను ప్రధానంగా ఎన్నికల ప్రచారంలో లేవనెత్తాలని పార్టీ భావిస్తోంది. పథకాల లబ్దిదారులకు కలుగుతున్న ప్రయోజనం, సాంస్కృతిక జాతీయవాదం, సైద్ధాంతిక అంశాలను ప్రముఖంగా ఓటర్లలోకి తీసుకువెళ్లనుంది.

యూపీని సమాజ్‌వాదీ పార్టీ పాలించినప్పటితో పోలిస్తే పాలనలో ఎలాంటి మార్పు వచ్చిందనేది గణాంకాలతో ప్రజల ముందుంచేందుకు కమలనాథులు సమాయత్తమవుతున్నారు. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) కూడా కీలకం కానుంది. అయోధ్యలో రామాలయ విరాళాల చోరీపై ఇటీవల వచ్చిన ఆరోపణలను ఈసారి విపక్షాలు ప్రచారాస్త్రంగా మలచుకునే అవకాశం ఉంది. నిందితులపై ఇప్పటికే చర్యలు చేపట్టామని భాజపా దీనిని తిప్పికొట్టనుంది. అయోధ్య అంశం తీవ్రతను తగ్గించేలా ఇటీవలి కాలంలో శ్రీకృష్ణ జన్మభూమి (మథుర), కాశీ విశ్వనాథ్ ప్రచారంలోకి తీసుకువచ్చినట్లు పార్టీ నేత ఒకరు చెప్పారు.

''చీకటిపడ్డాకా తమ కుమార్తెలు సురక్షితంగా ఇళ్లకు చేరగలుగుతున్నారా.. పథకాల లబ్ధి వాస్తవంగా ప్రజలకు చేరుతోందా.. గూండారాజ్ రోజుల నుంచి రాష్ట్రం ఎంతవరకు మారింది.. అనే మూడు అంశాల ఆధారంగా యూపీ ప్రజలు మా పనితీరును నిర్ణయిస్తారు'' అని భాజపాకు చెందిన మరో నేత చెప్పారు.

2024 ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీతో కలిసి పనిచేసిన 'జనతా ఉన్నతి పార్టీ' ఆదివారం భాజపాకు తమ మద్దతును ప్రకటించింది.

మరోవైపు ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు సోమవారం దిల్లీలో ప్రాథమిక చర్చలు జరపనున్నాయి.

భక్తితో వెళ్లి.. ఏనుగు విగ్రహం కింద
ఇరుక్కుపోయి!



మధ్యప్రదేశ్‌లో ఓ భక్తుడికి ఊహించని అనుభవం ఎదురైంది. రాతి ఏనుగు విగ్రహం కాళ్ల సందులోంచి వెళ్లేందుకు యత్నించిన ఆయన.. అక్కడే ఇరుక్కుపోయారు. బయటకు రాలేక నానా అవస్థలు పడ్డారు. తీవ్రంగా శ్రమించి చివరకు ఎలాగోలా బయటపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే, ఇది ఎప్పుడు తీశారో తెలియరాలేదు.

మధ్యప్రదేశ్‌లోని అనుప్పుర్ జిల్లా అమర్‌కంటక్‌లో నర్మద ఆలయం ఉంది. ఇక్కడి రాతి ఏనుగు విగ్రహం కాళ్ల సందులోంచి వెళ్లినవారి కోర్కెలు నెరవేరుతాయని, పాపాలు తొలగిపోతాయని స్థానికుల నమ్మకం. ఈ క్రమంలో ఓ వ్యక్తి విగ్రహం కింది నుంచి వెళ్లేందుకు యత్నించారు. అయితే.. పూర్తిగా బయటకు రాలేకపోయారు. తన శరీరాన్ని కదిలించేందుకు తంటాలు పడుతున్న దృశ్యం వీడియోలో కనిపిస్తోంది. అక్కడే ఉన్న కొంతమంది భక్తులు ఆయన పరిస్థితిని గమనించి సూచనలు ఇచ్చారు. మరికొందరు బయటకు లాగేందుకు యత్నించారు. చాలా సేపటి తర్వాత ఆ వ్యక్తి బయటకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ కొంతమందికి ఇదే పరిస్థితి ఎదురైనట్లు సమాచారం.

రసాయన కుంకుమ లేకుండా చూడండి



కేరళ హైకోర్టు ఆదేశం

శబరిమలలోని సన్నిధానం, కొట్టాయం జిల్లాలోని ఎరుమేలివద్ద రసాయన కుంకుమ ఆ తరహాలో ఏదైనా కృత్రిమ రంగుల నిల్వ, విక్రయం, వినియోగం లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేరళ హైకోర్టు ఆదేశించింది. శబరిమలకు వెళ్లే మార్గంలోని విశ్రాంతి ప్రదేశాల్లో భక్తులకు ఏర్పాట్ల విషయంలో కోర్టు తనంతట తానుగా చేపట్టిన విచారణ సందర్భంగా జస్టిస్ రాజా విజయరాఘవన్, జస్టిస్ కె.వి.జయకుమార్‌లు ఈ మేరకు ఆదేశాలిచ్చారు. శబరిమల వద్ద ఈ రసాయన పొడివల్ల కాలుష్యం ఏర్పడుతుందని, అది పంబా నదిలో కలిసి ప్రజారోగ్యానికి ముప్పు కలగొచ్చన్న ఆందోళన నేపథ్యంలో ఈ అంశాన్ని న్యాయస్థానం సీరియస్‌గా తీసుకుంది.

పంబాలో వ్యర్థాలు వేసినవారికి రూ.5వేల జరిమానా

పథనంతిట్ట: పంబా నదిలో దుస్తులు, వ్యర్థాలను వేస్తున్నవారికి శబరిమల అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కైనిక్కర ఆదివారం రూ.5వేల వరకూ జరిమానాలు విధించారు.

గోమాతకు ఘనంగా అంతిమయాత్ర



పదేళ్ల క్రితం దూడను తెచ్చి ప్రేమగా పెంచుకున్న ఓ కుటుంబం.. దానికి 'గౌరి' అనే పేరు పెట్టి కుటుంబంలో ఒకరిగా భావించింది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆ ఆవు ఈ నెల 16న మరణించింది. కన్నీటి పర్యంతమైన కుటుంబికులు గోమాతకు ఘనంగా అంతిమ యాత్ర నిర్వహించారు. రాజస్థాన్‌లోని భీల్వాడా పట్టణం విజయ్ సింగ్ పథిక్ నగర్‌కు చెందిన న్యాయవాది అశోక్ గట్టానీ కుటుంబం గత ఏడాది గౌరి పుట్టిన రోజును కేక్ కటింగ్‌తో ఘనంగా జరిపింది. ఉన్నపళంగా జబ్బు పడిన గౌరికి వైద్య చికిత్స అందించినా కోలుకోలేకపోయింది. పూలదండలతో అలంకరించిన వాహనంలో ఆవు భౌతిక కాయాన్ని ఉంచి.. డోలు చప్పుళ్లు, భజనలతో ఊరేగింపుగా ఖననానికి తరలించారు. కొఠారీ నదీ ఒడ్డున వేదమంత్రాల మధ్య అంత్యక్రియలు జరిపి.. సాయంత్రం సంతాప సభ నిర్వహించారు.

10,767 కి.మీ. పయనించి..
లాతూర్‌లో తేలిన రాబందు



బందీగా పెంచిన ఓ భారతీయ రాబందు మూడు రాష్ట్రాల మీదుగా 10,767 కి.మీ. ప్రయాణించి మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా అవుసాలో కనిపించింది. అంతరించిపోయే దశలో ఉన్న జాతికి చెందిన ఈ పక్షి లాతూర్ జిల్లాలో కనిపించడం ఇదే మొదటిసారని వన్యప్రాణి ప్రేమికులు చెబుతున్నారు. ఏడేళ్ల వయసు గల ఈ ఆడ రాబందుకు ఎఫ్14/ఎం99 అనే ట్యాగుతో శాటిలైట్ ట్రాన్స్‌మీటరు అమర్చారు. ఏడాది ప్రారంభంలో మహారాష్ట్రలోని మేల్ఘాట్ పులుల అభయారణ్యం నుంచి విడుదల చేసిన ఈ రాబందు మధ్యప్రదేశ్, కర్ణాటకల మీదుగా తిరిగి ఈ నెల 18న మళ్లీ మహారాష్ట్రలో కనిపించింది. హరియాణాలోని పింజోర్‌లో ఉన్న బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ కేంద్రంలో పెంచిన మొత్తం 15 రాబందులను పునరావాస కార్యక్రమంలో భాగంగా విడుదల చేసి, వాటి కదలికలను పర్యవేక్షించారు. మృత కళేబరాలను ఏరివేయడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టే రాబందులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తాయి. చికిత్సలో భాగంగా డైక్లోఫెనాక్ అనే మందు వాడిన పశువుల మృత కళేబరాలను తినే రాబందుల్లో మూత్రపిండాలు పాడై దేశంలో వీటి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది.

ఉద్యోగం వదిలి సాగులోకి..
78 దేశాలకు 'పసుపు' ఎగుమతి

హరియాణాలోని కురుక్షేత్ర జిల్లాకు చెందిన జితేంద్ర సింగ్ కరోనా సమయంలో కార్పొరేట్ ఉద్యోగం వదిలి సాగులోకి దిగారు. మనుషుల్లో రోగ నిరోధక శక్తి ప్రాధాన్యం గుర్తించి పసుపు సాగుకు శ్రీకారం చుట్టారు. ఎంబీఏ చదివి వ్యవసాయం ఎందుకని కుటుంబ సభ్యులు వారించినా వెనకడుగు వేయలేదు. కొద్దిపాటి పొలంలో రూ.10,000 పెట్టుబడితో మొదలైన సాగు ఐదేళ్లలో 7 ఎకరాలకు విస్తరించింది. ప్రస్తుతం పసుపు ఆధారిత ఉత్పత్తులను 78 దేశాలకు ఎగుమతి చేస్తూ ఏటా రూ.15 లక్షల టర్నోవరును జితేంద్ర సాధిస్తున్నారు. ''లుధియానా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పసుపు సాగుపై శిక్షణ పొందా. మొదటి రెండేళ్లు గడ్డుకాలం నడిచింది. ఆర్థిక ఒత్తిళ్లు, సమాజం విమర్శలు సవాలుగా మారాయి. నాకున్న మార్కెటింగ్ పరిజ్ఞానంతో మొండిగా ముందుకు వెళ్లా. ముడి పసుపును నేరుగా అమ్మే బదులు ప్రాసెస్ చేసి, 7 రకాల ఉత్పత్తులను విక్రయిస్తున్నా. మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నా'' అని జితేంద్ర వివరించారు.



ఆ క్రీముతో నేనూ కిడ్నీ వ్యాధి బారినపడ్డా: గాయకుడు సలీం

స్నేహితుడి సలహాతో గతంలో ఓ ఫెయిర్‌నెస్ క్రీము వాడిన తానూ కిడ్నీ వ్యాధి బారినపడినట్లు ప్రముఖ మలయాళ గాయకుడు, సంగీత దర్శకుడు సలీం కొడత్తూర్ తెలిపారు. మలప్పురం జిల్లాకు చెందిన బాలిక (17) ఇన్‌స్టా వీడియో చూసి ఫెయిర్‌నెస్ క్రీము వాడటంతో దేహంలోకి పాదరసం చేరి తీవ్రమైన కిడ్నీ వ్యాధికి గురైన విషయం బయటపడటంతో సలీం ఆదివారం మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. క్రీము వాడిన కొన్ని నెలల్లోనే మూత్రనాళ ఇన్ఫెక్షను, కనురెప్పలు.. కాళ్ల వాపు, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటి రుగ్మతలతో బాధపడినట్లు వెల్లడించారు. తన శరీరంలో ఆల్బుమిన్ అనే ప్రొటీన్ తగ్గిపోతోందని, అలాగే కొనసాగితే కిడ్నీలు పని చేయవని వైద్యుడు చెప్పారన్నారు. ఆసుపత్రిలో చేరగా మెంబ్రనస్ నెఫ్రోపతి అనే మూత్రపిండాల వ్యాధితో తాను బాధపడుతున్నట్లు బయాప్సీలో తేలిందని, కొన్ని నెలలపాటు చికిత్స పొందినట్లు వివరించారు.

అవి పాక్ నుంచి వస్తున్నాయ్: మంత్రి

ఫేస్ క్రీమ్ వాడటంవల్ల కిడ్నీ వ్యాధికి గురైనట్లు వచ్చిన వార్తలపై కేరళ ఆరోగ్య మంత్రి మురళీధరన్ స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫేస్‌క్రీమ్, ప్రొటీన్ పౌడర్లను తనిఖీ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ ఉత్పత్తులు పాకిస్థాన్ నుంచి వస్తున్నాయని, మంగళూరుకాసర్‌గోడ్ ప్రాంతంలో వాడుతున్నట్లు తేలిందని వివరించారు.

చైనా నుంచి బంగ్లాదేశ్‌కు సీక్రెట్‌గా క్షిపణుల తయారీ సామగ్రి..!



చైనా నుంచి బంగ్లాదేశ్ కు ప్రయాణిస్తున్న ఓ సరకు రవాణా నౌకను ఇండోనేషియా నౌకాదళ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కొమొరోస్ జెండా కలిగిన 'ఎంవీ స్టార్ లైన్స్' అనే నౌక చైనాలోని లియాన్యుంగాంగ్ పోర్ట్ నుంచి బంగ్లాదేశ్‌లోని మోంగ్లా రేవుకు వెళ్తుంగా.. నవంబర్ 7న బెల్వాన్ సమీపంలోని ఇండోనేషియా జలాల్లో దానిని అడ్డగించారు. అందులోని సిబ్బంది అనుమానాస్పదంగా వ్యవహరించడంతో తనిఖీలు చేపట్టగా.. బీజింగ్ నుంచి ఢాకాకు రహస్యంగా క్షిపణి తయారీ సామగ్రిని చేరవేస్తున్నట్లు తేలింది. నౌకలోని 15 కంటైనర్లలో రాకెట్, క్షిపణి తయారీలో ఉపయోగించే 405 టన్నుల సోడియం పెర్‌క్లోరేట్ ఉన్నట్లు తెలిపారు. దీంతో దాదాపు 100 క్షిపణులు తయారు చేయొచ్చని ఇండోనేషియా నౌకాదళ కమాండర్ తెలిపారు.

అంతే కాకుండా నౌకలో లక్షలాది రిజిస్టర్‌కాని సిమ్ కార్డులను కూడా అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నౌక రిజిస్ట్రేషన్, షిప్పింగ్ పత్రాలలో కూడా తేడాలు ఉన్నాయన్నారు. అయితే, బంగ్లాదేశ్‌లో చిన్నపాటి ఆయుధాలను ఉత్పత్తి చేసే దేశీయ సైనిక పరిశ్రమ ఉన్నప్పటికీ.. రాకెట్లు, క్షిపణులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు. అలాంటప్పుడు క్షిపణుల తయారీలో వినియోగించే రసాయనాన్ని బీజింగ్.. ఆ దేశానికి ఎందుకు చేరవేస్తోందనే విషయంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

'రష్యా యుద్ధనౌకను ముంచేశాం'..
వీడియో విడుదల చేసిన జెలెన్‌స్కీ

ఆఫ్రికా దేశమైన లిబియా తీరంలో రష్యాకు చెందిన ఓ చిన్నపాటి యుద్ధనౌక ను ముంచేయడంతోపాటు మరో సరకు రవాణా నౌకపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా విడుదల చేశారు. నష్టనివారణకు శత్రు దేశం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తమ భద్రతా సంస్థల సేవలను ప్రశంసించారు. సీ డ్రోన్లు వెళ్లి నౌకలను ఢీకొట్టి పేలిపోవడం, పెద్దఎత్తున మంటలు ఎగసిపడటం వంటి దృశ్యాలు జెలెన్‌స్కీ పోస్ట్ చేసిన వీడియోలో కనిపించాయి.

''రష్యా యుద్ధానికి ప్రతిస్పందనగా లిబియా తీరంలో అద్భుతమైన ఆపరేషన్ చేపట్టాం. ఉక్రెయిన్‌లో తయారైన ఏడు నేవీ డ్రోన్లను ప్రయోగించి.. రెండు రష్యా నౌకలపై దాడి చేశాం. అందులో ఒకటి చిన్నపాటి యుద్ధనౌక 'మెర్క్యురీ'. 2023లో అందుబాటులోకి వచ్చిన సరికొత్త రష్యా యుద్ధనౌకల్లో ఇది ఒకటి. ఈ దాడిలో ఓ కేఏ27 యుద్ధ హెలికాప్టర్ కూడా ధ్వంసమైంది. అదేవిధంగా సరకు రవాణా నౌక 'ఎమ్‌వీ అంగారా'నూ లక్ష్యంగా చేసుకున్నాం. ఆయుధాల రవాణాకు దీన్ని ఉపయోగించేవారు'' అని జెలెన్‌స్కీ తెలిపారు. ఇంధనం, ఇతర సామగ్రి కోసం మెర్క్యురీ యుద్ధనౌక లిబియాలోని బెంగాజీ నౌకాస్థావరంలో ఉన్న సమయంలో ఈ దాడి జరిగిందని స్థానిక అధికారులు తెలిపారు.

బిస్లరీ వాటర్ సురక్షితం కాదు: ఎఫ్ఎస్ఎస్ఏఐ

బిస్లరీ వాటర్ సురక్షితమేమీ కాదని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) వెల్లడించింది. ఇటీవల బిస్లరీ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నమూనాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ పరీక్షించింది. పరిమితికి మించి బ్రోమేట్ స్థాయిలు ఆ నీటిలో ఉన్నట్లు వెల్లడించింది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం ప్రకారం బిస్లరీ సురక్షితం కాదని పేర్కొంది. దీంతో సంస్థ అప్పీల్ చేయడంతో ఫుడ్ ల్యాబోరేటరీలో మరోసారి పరీక్షలు చేశారు. ల్యాబ్ పరీక్షల్లోనూ ఆ నీళ్లలో పాలీ న్యూక్లియర్ ఏరోమాటిక్ హైడ్రోకార్బన్లు ఉన్నట్లు గుర్తించారు. ఆ సంస్థపై ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి మంజూరు చేసింది.

భేష్ హీమా.. ధైర్యంగా నిలిచావ్



- మధ్యప్రదేశ్ బాలికకు ఫుట్‌బాల్ దిగ్గజం బెక్‌హామ్ ప్రశంస

మధ్యప్రదేశ్‌లోని ఝాబువా జిల్లాకు చెందిన గిరిజన బాలిక హీమా నినామా (17) తన బాల్య వివాహాన్ని స్వయంగా అడ్డుకుని, చదువుకు ప్రాధాన్యం ఇచ్చిన తీరు ప్రశంసనీయమని ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్, యునిసెఫ్ సౌహార్ద రాయబారి డేవిడ్ బెక్‌హామ్ అభినందించారు. ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా హీమా కథనాన్ని బెక్‌హామ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ ఆమె ధైర్యాన్ని, దృఢ నిశ్చయాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. ఉపాధ్యాయుల సాయంతో హీమా తన బాల్యవివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, ఇతర బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఎలా ఆశిస్తోందో ఆయన వివరించారు. యునిసెఫ్ ఇండియా విభాగం సైతం హీమా కథనాన్ని చిన్న డాక్యుమెంటరీగా విడుదల చేసింది. 11వ తరగతి పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైన హీమా ఇప్పుడు 12వ తరగతి చదువుతున్నట్లు అధికారులు తెలిపారు.



భూగర్భంలో గ్యాస్ తయారీ...

విద్యుత్, ఇతర ఇంధన అవసరాలకు దేశీయంగా బొగ్గే ప్రధాన ఆధారంగా నిలుస్తోంది. ఉపరితలం నుంచి బొగ్గును వెలికి తీయడంతో పాటు నేరుగా దాన్ని కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోంది. దీన్ని నివారించి భారత్ ఇంధన భద్రత సాధించడానికి అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ) ఎంతో తోడ్పడుతుంది. అందుకే ఇటీవల యూసీజీపై ఇండియా ప్రధానంగా దృష్టి సారిస్తోంది.

తయారీ రంగ వృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ఆధునిక సాంకేతికతల విస్తరణ వంటివి నేడు దేశాల అభివృద్ధికి కీలకంగా మారాయి. వాటన్నింటికీ నిరంతర విద్యుత్, ఇంధనం తప్పనిసరి అవసరాలవుతున్నాయి. వాటికోసం ఇప్పటికీ శిలాజ ఇంధనాలపైనే ఇండియా అధికంగా ఆధారపడుతూ భారీగా విదేశ మారకద్రవ్యాన్ని వెచ్చిస్తోంది. పైగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు ఇంధన సరఫరాలు సన్నగిల్లి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

దేశీయ ఇంధన అవసరాలను ఇప్పటికీ ప్రధానంగా బొగ్గే తీర్చుతోంది. భారతదేశంలో నలభై అయిదు వేలకోట్ల టన్నులకు పైగా బొగ్గునిల్వలు ఉన్నాయని అంచనా. అందులో సుమారు అయిదు వేల కోట్ల టన్నులు లిగ్నైట్ రూపంలో (అల్ప ప్రమాణ బొగ్గుగా పేర్కొనవచ్చు) లభ్యమవుతున్నాయి. మిగిలిన బొగ్గు నిల్వల్లో అధికభాగం ఒడిశా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలో ఉన్నట్లు అంచనా. ఈశాన్య భారతదేశంలో తక్కువ కర్బనశాతం కలిగిన బొగ్గు లభ్యమవుతుంది. ఇటీవలి అంచనాల్లో ఆంధ్రప్రదేశ్‌లోనూ గణనీయంగా నిల్వలున్నట్లు వెల్లడైంది.

లోతునుబట్టి వెలికితీత

వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే బొగ్గును ప్రామాణికంగా ఆంత్రసైట్, బిట్యూమినస్, లిగ్నైట్‌లుగా విభజించవచ్చు. ఆంత్రసైట్ అత్యధిక ప్రామాణికమైనది. తరవాతి స్థానం బిట్యూమినస్‌ది. సాపేక్ష వేడి, కార్బన్, తేమ శాతాలను బట్టి బొగ్గు ప్రామాణికతను నిర్ణయిస్తారు. ఆంత్రసైట్ బొగ్గులో 86శాతం నుంచి 97శాతం దాకా కార్బన్ ఉంటుంది. తేమ దాదాపు మృగ్యమే. సాపేక్ష వేడి 32 నుంచి 35 మెగాజౌల్స్ పర్ కిలోగ్రామ్ (ఎంజే/కేజీ)గా ఉంటుంది. బిట్యూమినస్‌లో 50 నుంచి 90శాతం కార్బన్ లభిస్తే, తేమ రెండు నుంచి 15శాతం వరకు ఉండవచ్చు. సాపేక్షవేడి 23 నుంచి 33 ఎంజే/కేజీగా ఉంటుంది. లిగ్నైట్‌లో 25 నుంచి 35శాతం కార్బన్, 35 నుంచి 55శాతం తేమ, సాపేక్షవేడి 17 నుంచి 18 ఎంజే/కేజీగా ఉంటాయి.

బొగ్గు లభ్యమవుతున్న లోతులను బట్టి దాన్ని వెలికితీసేందుకు మెరుగైన విధానాలను అనుసరిస్తే పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. సాధారణంగా 300 మీటర్ల లోపు లోతుల్లో ఉన్న బొగ్గును ఉపరితల తవ్వకం ద్వారా బయటికి తీస్తారు. అంతకన్నా ఎక్కువ లోతుల్లో ఉంటే భూగర్భ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ) ప్రక్రియ ద్వారా రసాయన ప్రక్రియలకు గురిచేసి సిన్‌గ్యాస్‌ను ఉత్పత్తి చేస్తారు. ఇలాంటి పరిశ్రమలు పలు దేశాల్లో విజయవంతంగా పనిచేస్తున్నాయి. భారతదేశంలో ఇప్పటిదాకా ఉపరితల తవ్వకం ద్వారానే బొగ్గును అధికంగా వెలికితీస్తున్నారు. ఇటీవలి కాలంలో పరిశోధనల వల్ల అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ) మొదలైంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని చింతలపూడి, రేచర్ల ప్రాంతాల్లో బిట్యూమినస్ బొగ్గు 600 మీటర్లకు మించిన లోతులో నిక్షిప్తమై ఉండటం యూసీజీకి అనుకూలమవుతుంది.

పర్యావరణానికి మేలు

ఉపరితల బొగ్గు తవ్వకంతో పోలిస్తే యూసీజీలో అనేక లాభాలున్నాయి. ఉపరితల బొగ్గు తవ్వకంలో గాలిలోకి అపరిమితమైన ధూళి చేరుతుంది. యూసీజీలో ధూళికాలుష్యం ఉండదు. ఉపరితలం నుంచి బొగ్గును వెలికితీసేటప్పుడు రవాణా, నిల్వ సమయంలో అధిక స్థాయిలో కార్బన్‌డయాక్సైడ్, మీథేన్ తదితర గ్రీన్‌హౌస్ వాయువులు వెలువడతాయి. యూసీజీలో చాలా చౌకగా కర్బన ఉద్గారాల పట్టివేత, నిల్వకు వీలుచిక్కుతుంది. ఉపరితల తవ్వకంలో ఘనవ్యర్థాలు, బూడిద, స్లాగ్ (చిట్టెం లేదా లోహ మలినం) అత్యధిక పరిమాణంలో విడుదలవుతాయి. యూసీజీలో ఘనవ్యర్థాలు దాదాపు ఉండవు. ఉపరితల తవ్వకంలో వెలువడే ఆమ్లగుణ కారకాలవల్ల నీటికాలుష్యం అధికంగా ఉంటుంది. 300 మీటర్లలోపు లోతు యూసీజీలో నీటి కాలుష్యం అదే స్థాయిలో ఉంటుంది. 600మీటర్లకు మించిన లోతుల్లో ఆ ప్రమాదం ఉండదని చెప్పవచ్చు. ఉపరితల తవ్వకంలో ధ్వని కాలుష్యమూ విపరీతమే. యూసీజీలో అది దాదాపు లేనట్లే. ఉపరితల తవ్వకంలో భూమిని తొలచడం వల్ల ఇక ఆ ప్రాంతం ఇతర వినియోగానికి పనికిరాదు. యూసీజీలో 300 మీటర్ల లోపు తవ్వకాలలో భూమి కుంగే వీలుంది. కానీ, 600 మీటర్ల పైబడి లోతుల్లో అది చాలా తక్కువ. ముఖ్యంగా బీమ్స్, పిల్లర్ల పద్ధతితో కేవ్ మోడల్ రసాయనిక ప్రక్రియలో భూమి కుంగడం ఉండదనే చెప్పవచ్చు. ఉపరితల తవ్వకంలో లోతుకు వెళ్లేకొద్దీ ఆకస్మిక వరదలు, మట్టిపెళ్లలు విరిగిపడే విపత్తుల వల్ల కార్మికుల భద్రతకు ముప్పు పర్వడుతుంది. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌లో ఆ భయాలేవీ ఉండవు. పైగా, ఉపరితల గనుల మూసివేతతో చూస్తే యూసీజీ గనుల మూసివేత చాలా సులువు. ఖర్చు తక్కువ. భద్రత ఎక్కువ. పర్యావరణ హితకరంగా వాటిని మూసివేయవచ్చు.

అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌లో ఉత్పత్తి అయ్యే సిన్‌గ్యాస్, హైడ్రోజన్ వంటివి విద్యుత్తుతో పాటు యూరియా, అమ్మోనియా, ఎరువుల ఉత్పత్తికి ఉపయోగపడతాయి. దానివల్ల డ్రైవర్లు మొదలు సాంకేతిక నిపుణుల వరకు అనేక ఉపాధి అవకాశాలు అందివస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌లోకి రాబోతున్న రూ.2.73 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల వల్ల అనేక పరిశ్రమలు ఆవిర్భవిస్తాయి. దానివల్ల ఏపీకి రాబోయే ముప్పై సంవత్సరాల్లో రెండు లక్షల కోట్ల రూపాయల ఆదాయం లభించే అవకాశం ఉంది. అంతే కాకుండా సిన్‌గ్యాస్ వల్ల ఇండియాకు ఇంధన భద్రత లభిస్తుంది. అయితే, ఈ ప్రక్రియలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తేనే మెరుగైన ఫలితాలు సిద్ధిస్తాయి. అప్పుడే పర్యావరణహితంగా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది.

యూసీజీ ద్వారా వచ్చే మెగావాట్-అవర్ (ఎమ్‌డబ్ల్యూహెచ్) విద్యుత్ వ్యయం రూ.3800 నుంచి రూ.5200 వరకు ఉంటుంది. కొత్తగా మొదలుపెట్టే ఉపరితల తవ్వకం బొగ్గు ద్వారా మెగావాట్-అవర్ విద్యుదుత్పత్తికి అయ్యే వ్యయం రూ.6000 నుంచి రూ.9600 ఉంటుంది. ఇప్పటికే ఉన్న పాత మైనింగ్‌లోనైతే రూ.3వేల నుంచి రూ.7వేల వరకు ఖర్చవుతుంది. అంటే యూసీజీ పద్ధతిలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ చాలా చౌక.



స్వీయ క్రమశిక్షణే...

సమాజానికి రక్షా కవచం!

అది... 1959 అక్టోబరు 21వ తేదీ. లద్దాఖ్‌లోని హాట్‌స్ప్రింగ్స్ దగ్గర రక్తం గడ్డకట్టే చలిలో సీఆర్పీఎఫ్ బలగాలు సరిహద్దు విధుల్లో ఉన్నాయి. సంఖ్యాపరంగా ఎంతో బలంగా ఉన్న చైనా సైన్యం అకస్మాత్తుగా దాడికి దిగింది. మన పదిమంది భారతీయ జవాన్లు వెన్నుచూపక, చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి మాతృభూమి ఒడిలో అమరులయ్యారు. వారి అద్వితీయ త్యాగానికి గుర్తుగానే, 1960 నుంచి అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నాం. దిల్లీలోని జాతీయ పోలీసు స్మారకం శౌర్యకుడ్యంపై స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటివరకు విధి నిర్వహణలో అసువులు బాసిన 36,250 మందికి పైగా అమర పోలీసుల పేర్లు శిలాక్షరాలతో లిఖితమై ఉన్నాయి. ఏటా సగటున దేశవ్యాప్తంగా దాదాపు 200 మంది పోలీస్ సిబ్బంది అమరులవుతున్నారు. ఈ పవిత్ర దినాన ఆ వీరులకు ప్రణమిల్లడం జాతి కర్తవ్యం.



అసలైన సంస్మరణ...

శాంతిభద్రతల పరిరక్షణ కోసం అమరులు ప్రాణాలర్పించారో, ఆ శాంతిని కాపాడేందుకు సదా శ్రమిస్తున్న పోలీసుల అంకితభావాన్ని గుర్తించడమే అసలైన సంస్మరణ. సమాజమంతా పండుగలు, వేడుకలు, సంబరాల్లో మునిగి తేలుతున్నప్పుడు, తమ సొంత కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను పక్కన పెట్టి వీధుల్లో నిరంతరం పహారా కాసేది రక్షకభటులే. కుండపోత వర్షాల్లో నడుములోతు నీళ్లలో గంటల తరబడి నిలబడి ప్రమాదాలను నివారించే ట్రాఫిక్ సిబ్బంది శ్రమ వెలకట్టలేనిది. ఈ కర్తవ్య నిర్వహణ కేవలం చట్టాన్ని అమలు చేయడంతోనే ముగిసిపోవడం లేదు; మానవీయ కోణాన్నీ స్పృశిస్తోంది. రోడ్డుపై అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిన బాధితులకు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు సమయస్ఫూర్తితో సీపీఆర్ చేసి పునర్జన్మనివ్వడం, క్షణికావేశంలో ఆత్మహత్యలకు సిద్ధపడిన వారిని చివరి క్షణాల్లో కాపాడటం, కొవిడ్ సంక్షోభంలో అనాథ శవాలకు సైతం కన్నవారిలా అంత్యక్రియలు నిర్వహించడం వెనుక ఉన్నది ఖాకీ చొక్కా చాటున దాగిన నిఖార్సయిన ఆర్ద్రతే. ఈ నిస్వార్థ త్యాగంలో పోలీసుల కుటుంబాల పాత్ర తక్కువేమీ కాదు. ఆపదలో ఉన్న సామాన్యుల ప్రాణాలు నిలిపేందుకు ఏటా ఈ సంస్మరణ వారోత్సవాల్లో వేలాది యూనిట్ల రక్తదానం చేసే ఉన్నతమైన సంప్రదాయం పోలీసు విభాగానిది.

ఒకప్పటి వీధి స్థాయి నేరాల నుంచి, నేడు కంటికి కనిపించని సైబర్ యుద్ధాలు మొదలయ్యాయి. ఇవి సమాజానికి సరికొత్త ముప్పుగా పరిణమిస్తున్నాయి. వీటికి దీటుగా కమాండ్ కంట్రోల్ నెట్‌వర్క్, డయల్ 112 ద్వారా నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరే రెస్పాన్స్ వాహనాలు, మహిళలకు అండగా టీమ్స్, స్పందన వంటి ఆధునిక రక్షణ వ్యవస్థలు నిరంతరం ప్రజలకు రక్షణ కవచాలుగా నిలుస్తున్నాయి. సైబర్ మోసం జరిగిన మొదటి గోల్డెన్ అవర్‌లో పౌరుల సమాచారంతో, 1930 హెల్ప్‌లైన్ ద్వారా ప్రజల సొమ్మును కాపాడగలుగుతున్నాం. తెరవెనుక పోలీసులు ప్రాణాలకు తెగించి చేసే దర్యాప్తే పౌరుల భద్రతకు అసలైన గ్యారెంటీ. ఇక్కడే పోలీసుల త్యాగానికి, పౌరుల బాధ్యతకు మధ్య అనుసంధానాన్ని గుర్తించాలి. రాత్రివేళల్లో రోడ్డుపై ప్రజారక్షణ కోసం నిలబడి తనిఖీలు చేస్తున్న పోలీసు అధికారులు, హోంగార్డులు కొన్నిసార్లు మితిమీరిన వేగం, నిర్లక్ష్యంతో కూడిన డ్రైవింగ్ కారణంగా ప్రమాదాల బారిన పడుతుండటం బాధాకరం. శాంతిభద్రతలను కాపాడే రక్షకభటుడి కుటుంబం సంక్షోభంలో పడకుండా చూసుకోవడం సమాజంగా మనందరి నైతిక కర్తవ్యం. పౌరులు ప్రదర్శించే స్వీయ క్రమశిక్షణే ఇటు సమాజానికి రక్షణ కవచం, అటు విధుల్లో ఉన్న రక్షకభటుడికి అసలైన భరోసా. మన భద్రత కోసం రోడ్డుపై నిలబడిన పోలీసును క్షేమంగా చూసుకోవడం, అంతిమంగా సమాజ శాంతిని కాపాడుకోవడమే!

భద్రత కోసం బాధ్యతగా...

ఒక ప్రాణాన్ని కాపాడేందుకు పోలీసులు ఏర్పాటు చేసే గ్రీన్ ఛానల్‌లో వందలాది వాహనదారులు క్రమశిక్షణతో ఆగి అంబులెన్సుకు దారి ఇచ్చినప్పుడు, పోలీసుపౌర స్పృహ ఎంతటి అద్భుతాన్ని సృష్టిస్తుందో మనం చూస్తున్నాం. ఇదే బాధ్యతాయుత పౌర స్పృహ ప్రతిచోటా కనిపించాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం జరిమానాల కోసం కాదు; మన ప్రాణాలను, తోటివారి ప్రాణాలను కాపాడటానికేనని గుర్తించాలి. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించే సంస్కృతి సమాజంలో మరింతగా విస్తరించాలి. రాత్రివేళ తనిఖీలను అసౌకర్యంగా భావించకుండా మన భద్రత కోసమేనని గ్రహించి సహకరించాలి. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వదంతులను అడ్డుకోవడమే డిజిటల్ క్రమశిక్షణ. మాదకద్రవ్యాల సమాచారాన్ని పోలీసులకు చేరవేసి యువతను కాపాడుకోవాలి.

పిల్లలకు చిన్నతనం నుంచే పోలీసు వ్యవస్థను భయపెట్టే సాధనంగా కాకుండా, ఆపద వస్తే ప్రాణమిచ్చి కాపాడే ఆత్మీయ నేస్తంగా పరిచయం చేయాలి. అప్పుడే సమాజంలో భయం పోయి, నమ్మకం బలపడుతుంది. దేశ అంతర్గత రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం వేలాది మంది పోలీసులు ప్రాణాలు అర్పించారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. పెడదోవ పట్టకుండా, చట్టాన్ని గౌరవిస్తూ, నైతిక విలువలతో నిలబడే ప్రతి పౌరుడూ నిశ్శబ్ద రక్షకుడే. పోలీస్ సంక్షేమ నిధి ద్వారా అమరుల కుటుంబాలకు తోడుగా నిలవడం మనందరి కనీస ధర్మమైతే, చట్టబద్ధమైన బాధ్యతాయుత పౌర జీవనం గడపడమే ఆ అమరులకు మనం అర్పించగల నిజమైన నివాళి. శాంతిని కాపాడటం కేవలం ఖాకీ యూనిఫాం డ్యూటీ మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత కావాలి!

సాకులు చెప్పకండి...

తీసేశారు. అలా ఉద్యోగం పోగొట్టుకున్న వ్యక్తే తన ఊహలకు రెక్కలు తొడిగి.. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన యానిమేషన్ సామ్రాజ్యాన్ని నిర్మించారంటే నమ్మగలరా? ఈ రోజు డిస్నీ అంటేనే ఊహకు మారుపేరు.



ప్రపంచ ప్రఖ్యాత హారర్ రచయిత స్టీఫెన్ కింగ్. మొదట్లో ఆయన రాసిన నవలలను చాలావరకు ప్రచురణ సంస్థలు తిరస్కరించాయి. విసిగిపోయి వాటిని చెత్తబుట్టలో పడేశారు కూడా. అప్పుడు ఆయన భార్య.. వాటిని తీసి మళ్లీ పంపమని ప్రోత్సహించింది. చివరికి ఒక కంపెనీ ఒప్పుకొంది. ఆ తర్వాత కింగ్ వెనుదిరిగి చూడలేదు. ఇప్పటివరకు ఆయన పుస్తకాలు ప్రపంచవ్యాప్తంగా 35 కోట్ల కాపీలకు పైగా అమ్ముడయ్యాయి. తిరస్కారం కింగ్‌ను మరింత బలవంతుణ్ని చేసింది. జురాసిక్ పార్క్ వంటి అద్భుత చిత్రాల దర్శకుడు స్టీవెన్ స్పీల్‌బర్గ్. సినిమా అంటే విపరీతమైన అభిమానం ఉన్న ఆయన ఫిల్మ్‌స్కూల్లో చేరాలని ప్రయత్నిస్తే మూడుసార్లు సీటు నిరాకరించారు. పాఠశాల విద్యలో గ్రేడ్స్ సరిగా లేవని తిప్పి పంపారు. కానీ ఆయన సినిమాని వదులుకోలేదు. సొంతంగా షార్ట్ ఫిల్మ్స్ తీస్తూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈరోజు స్పీల్‌బర్గ్ హాలీవుడ్‌లోనే అత్యంత విజయవంతమైన దర్శకుడు. వీరి ముగ్గురి జీవితాలు మనకు ఒకే సందేశాన్ని ఇస్తున్నాయి. వైఫల్యం శాశ్వతం కాదు, తిరస్కారం ముగింపు కాదు. పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నాయని సాకు చెప్పి ఆగిపోతే, విజయం ఎప్పటికీ దూరంగానే ఉంటుంది. శక్తిమేరకు ప్రయత్నిస్తూ ముందుకు సాగాలి. ప్రతికూలతలే కృషికి ఇంధనంగా మారాలి. వారు మనకన్నా తెలివికలవాళ్లు, ధనవంతులు, పలుకుబడి ఉన్నవాళ్లు... ఇలాంటివన్నీ సాకులే. గెలవడానికి కావాల్సింది అవన్నీ కాదు, గెలిచితీరాలన్న పట్టుదల. ఒకసారి ఓడిపోయాక 'నా వల్ల కాదు' అనేయడం చాలా సులభం. కానీ అదే ఓటమి తర్వాత 'మళ్లీ ప్రయత్నిస్తా' అనడానికి గుండె ధైర్యం కావాలి. ఆ ధైర్యమే వారిని లెజెండ్స్‌ని చేసింది. ప్రయత్నిస్తే ఎవరినైనా విజేతల్ని చేస్తుంది.

**రికామీగా తిరుగుతున్న నిరుద్యోగ యువకుణ్ని 'ఉద్యోగం ఎందుకు రాలేదు?' అని అడిగితే 'అవకాశాలు లేవు' అంటాడు. వ్యాపారం చేసి నష్టపోయినవారు 'మార్కెట్ బాగాలేదు' అంటారు. పరీక్ష తప్పిన విద్యార్థి 'పేపర్ టఫ్‌గా వచ్చింది' అని చెబుతాడు. ప్రతి ఓటమికీ ఒక సాకు, ప్రతి వైఫల్యానికీ ఒక కారణం మన దగ్గర సిద్ధంగా ఉంటుంది. నా బతుకింతే, ఇంతకు మించి నావల్ల కాదు... లాంటి మాటలను మనం తరచూ ఎక్కడో ఒకచోట వింటూనే ఉంటాం. సాధారణ మనిషి పరిస్థితిని చూసి భయపడతాడు, గొప్ప వ్యక్తి అదే పరిస్థితిని సవాలుగా తీసుకుంటాడు. పిల్లలందరికీ ఇష్టమైన మిక్కీ మౌస్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ. ఆయన ఒకప్పుడు వార్తాపత్రికలో చిన్న ఉద్యోగం చేసేవారు. 'నీకు క్రియేటివిటీ లేదు' అంటూ అక్కడ ఉద్యోగం నుంచి అడుగు పెట్టడానికి వీల్లేనట్లుగా ఉండే పరిస్థితులను సమర్థంగా నిభాయించడంలో యంత్రాంగం చేతులెత్తేస్తుండటం, తప్పుడు సమాచార వ్యాప్తి వంటివి ఘోరకలులకు దారితీస్తున్నాయి. వేడుకల సమయంలో కొన్నిసార్లు నిర్వాహకుల నేరపూరిత నిర్లక్ష్యం సైతం ప్రాణాంతకమవుతోంది. హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో దాండియా ఉత్సవం కోసం ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ ట్రస్ విరిగిపడి మొన్న శనివారం ఒక విద్యార్థిని మరణించింది. పాతిక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇలాంటి దుర్ఘటనలు గతంలో అనేకం చోటుచేసుకున్నాయి. ఎక్కువ మంది ఒక్కచోటకు చేరేచోట చిన్న అలక్ష్యమైనా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని తెలిసీ పట్టించుకోనివారి మూలంగానే ఎన్నో కుటుంబాలు అనాథలవుతున్నాయి!

పండుగ వేళ... జాగ్రత్త!

కోల్‌కతాలో ఓ పూజా మండపం దగ్గర మొన్న జరిగిన తొక్కిసలాట వ్యవస్థాగత వైఫల్యాలను మరోసారి కళ్లకు కట్టింది. సరైన వెలుతురు సైతం లేకుండా ఇరుకిరుగ్గా ఉన్న ఆ ప్రదేశంలోకి వెల్లువలా వచ్చిన భక్తులు, జోరువానలో లోపలికి వెళ్లేందుకు వేగిరపడటంతో నెలకొన్న గందరగోళం పందొమ్మిది జీవితాలను కబళించింది. గతంలో రాజస్థాన్‌లోని చాముండా దేవి ఆలయంలోనూ నవరాత్రి సమయంలో సంభవించిన తొక్కిసలాటలో రెండు వందల మందికి పైగా బలయ్యారు. మధ్యప్రదేశ్‌లో కూడా పర్వదినం రోజుల్లోనే వంతెన కూలిపోతోందంటూ వ్యాపించిన వదంతులకు రతన్‌గఢ్ మాతా ఆలయానికి వచ్చిన భక్తుల్లో కల్లోలం రేగి వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. రద్దీ నియంత్రణలో ఎంత అప్రమత్తంగా ఉండాలో చెప్పే ఇలాంటి విషాదాల నుంచి అధికారులు పాఠాలేమీ నేర్చుకోకపోవడం వల్లే దేశీయంగా తొక్కిసలాటలు పరిపాటి అవుతున్నాయి. రేపు దసరా, ఆపైన దీపావళి పండుగల నేపథ్యంలో



ఆలయాలు, మార్కెట్లు ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోతుంటాయి. ఆయా ప్రాంతాల వారీగా భక్తజన రద్దీని ముందే అంచనా వేస్తూ, రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ యంత్రాంగం అనుక్షణం జాగ్రత్తగా ఉండాల్సిన సమయమిది!

అధికారిక లెక్కల ప్రకారం గడిచిన పాతికేళ్లలో దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో మూడువేల మందికి పైగా మరణించారు. గతేడాదిలోనే అలా దాదాపు 110 మంది మృత్యువాత పడ్డారు. జాతరలు, ప్రత్యేక పర్వదినాలు, రాజకీయ ర్యాలీలు, ప్రముఖుల కార్యక్రమాలకు జనం పోటెత్తుతుంటారు. అడుగు తీసి అడుగు పెట్టడానికి వీల్లేనట్లుగా ఉండే పరిస్థితులను సమర్థంగా నిభాయించడంలో యంత్రాంగం చేతులెత్తేస్తుండటం, తప్పుడు సమాచార వ్యాప్తి వంటివి ఘోరకలులకు దారితీస్తున్నాయి. వేడుకల సమయంలో కొన్నిసార్లు నిర్వాహకుల నేరపూరిత నిర్లక్ష్యం సైతం ప్రాణాంతకమవుతోంది. హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో దాండియా ఉత్సవం కోసం ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ ట్రస్ విరిగిపడి మొన్న శనివారం ఒక విద్యార్థిని మరణించింది. పాతిక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇలాంటి దుర్ఘటనలు గతంలో అనేకం చోటుచేసుకున్నాయి. ఎక్కువ మంది ఒక్కచోటకు చేరేచోట చిన్న అలక్ష్యమైనా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని తెలిసీ పట్టించుకోనివారి మూలంగానే ఎన్నో కుటుంబాలు అనాథలవుతున్నాయి!

సరైన భద్రతా ప్రణాళికలు కొరవడటం, నిబంధనలు నీరుగారిపోతుండటం వల్లే జనసమ్మర్ద ప్రాంతాల్లో ప్రాణాలు గాల్లో దీపాలవుతున్నాయి. ఈ దుస్థితిని తప్పించాలంటే ప్రమాదం జరిగాక హడావుడి చేయడం కాకుండా శాశ్వత ప్రాతిపదికన యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలి. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాల ప్రకారం పరిమితికి మించి ప్రజలను ఒక ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లో అనుమతించకూడదు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడటంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వేగంగా బయటపడే ఏర్పాట్లు చేయాలి. ఆధునిక సాంకేతికత సాయంతో జనప్రవాహాన్ని ప్రతిక్షణం పర్యవేక్షిస్తుండాలి. క్యూలైన్లలో ఉండేవారికి ఎప్పటికప్పుడు సరైన సమాచారం అందిస్తుండాలి. రద్దీ అధికంగా ఉండే ప్రదేశాలకు వెళ్లేవారూ విజ్ఞతతో వ్యవహరించాలి. చిన్నపిల్లలు, వృద్ధులను అలాంటి చోట్లకు తీసుకెళ్లకపోవడమే మేలు. నియమావళిని ఖాతరుచేయని నిర్వాహకులతోపాటు విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ శ్రద్ధ వహిస్తేనే ప్రజాభద్రతకు భరోసా లభిస్తుంది!



సొంత గూటికి చేరిన ఊటుకూరు సుధాకర్ రెడ్డి

పెనుకొండ నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వైసీపీ నాయకుడు ఊటుకూరు సుధాకర్ రెడ్డి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి, మంత్రి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా టీడీపీలోకి మంత్రి సవితమ్మ ఆహ్వానించారు.గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల టీడీపీని వీడి వైసీపీలో చేరారని తిరిగి సొంత గూటికి చేరుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఊటుకూరు పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

అంతర్జాతి వివాహాలకు ఎమ్మెల్యే ప్రోత్సాహం



అర్హ దంపతులకు చెక్కుల పంపిణీ

గుడిబండె: నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

అంతర్జాతి వివాహాలను ప్రోత్సహించే లక్ష్యంతో గుడిబండె తాలూకా పరిధిలో వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ఎమ్మెల్యే ఎస్.ఎన్. సుబ్బారెడ్డి ప్రోత్సాహక నగదు చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలోని తాలూకా పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన దంపతులకు ఎమ్మెల్యే స్వయంగా చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంతర్జాతి వివాహం చేసుకున్న దంపతులు జీవితాంతం పరస్పర ప్రేమ, నమ్మకం, విశ్వాసంతో అన్యోన్యంగా జీవించాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను సమానంగా పంచుకుంటూ, ఒకరికొకరు అండగా నిలుస్తూ ఆదర్శవంతమైన దాంపత్య జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి, సమాజ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు లక్ష్మీపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం నిర్లక్ష్యంతోనే కృష్ణా నీటిని
ఏపీ తరలించుకుపోతోంది

రాజమండ్రి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

కృష్ణా నదీ జలాల తరలింపు విషయంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్ర సీఎం నిర్లక్ష్యంతోనే కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆమె అన్నారు.సోమవారం ఆమె రాజమండ్రిలో పర్యటించిన ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో కవిత మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, పరస్పర సంబంధాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

అధికారిక అనుమతులు లేనప్పటికీ...

ఏపీ ప్రభుత్వం ఎలాంటి అధికారిక అనుమతులు లేనప్పటికీ కృష్ణా జలాలను తరలించుకుపోతోందని కవిత ఆరోపించారు.తెలంగాణ సీఎం అచేతన స్థితి వల్లే రాష్ట్రానికి నీటి విషయంలో అన్యాయం జరుగుతోందని ఆమె విమర్శించారు.రాష్ట్ర విభజన సమయంలోనే నిర్దేశించుకున్న రూల్స్ ప్రకారం..అపెక్స్ కౌన్సిల్ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని తాము భావించామని కవిత అన్నారు. చట్టబద్ధమైన పద్ధతిలో నీటి పంపకాలు జరిగితే రెండు రాష్ట్రాల మధ్య మంచి సంబంధాలు కొనసాగుతాయని కవిత అన్నారు.

ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం నీటి వనరులను న్యాయబద్ధంగా పంచుకోవాలని ఏపీ ప్రభుత్వానికి కవిత సూచించారు. ఈ అంశంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చొరవ చూపి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం రెండు తెలుగు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, తెలుగు ప్రజలుగా ఎప్పుడూ ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కాగా తన స్నేహితురాలి తల్లి మరణించడంతో ఆ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకే తాను రాజమహేంద్రవరం వచ్చినట్టు కవిత వివరించారు.

అసలు ఏమిటీ కృష్ణా నదీ జలాల పంపకం...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా నికర జలాలను, 2015 తాత్కాలిక ఒప్పందం ప్రకారం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలుగా పంపిణీ చేశారు. అయితే పరీవాహక ప్రాంతం, సాగునీటి అవసరాల దృష్ట్యా తమకు కనీసం 50 శాతం వాటా దక్కాలని తెలంగాణ డిమాండ్ చేస్తుండగా.. ప్రస్తుత కేటాయింపులనే కొనసాగించాలని ఏపీ వాదిస్తోంది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్రం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ పరిధిని విస్తరించగా, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పర్యవేక్షణలో ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై చర్చలు కొనసాగుతున్నాయి.

పశ్చిమ బెంగాల్ పేరు మార్పు
ఇకపై "పశ్చిమ బంగా"

పేరు మార్పుకు సిద్ధమైన బీజేపీ సర్కార్

కోల్‌కతా, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర పేరు మార్పుకు బీజేపీ సర్కార్ సిద్ధమైంది. ఈ మేరకు డిసెంబర్ 6న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి సువేందు అధికారి వెల్లడించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. రాష్ట్ర చరిత్ర, సంస్కృతికి అనుగుణంగా పేరు మార్పు అంశాన్ని గతంలో బీజేపీ తెర పైకి తీసుకువచ్చింది. రాష్ట్రం పేరును "పశ్చిమ బంగా"గా మార్చేందుకు అసెంబ్లీలో తీర్మానం పెట్టనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య కూడా గతంలో ప్రకటించారు. రాష్ట్ర చరిత్రతో పేరును అనుసంధానించడమే పేరు మార్పు ఉద్దేశమని బీజేపీ చెబుతోంది.

ఇదిలా ఉంటే, రాష్ట్రంలో గోవధను అనుమతించబోమని సువేందు అధికారి స్పష్టం చేశారు. ఇప్పటికీ రహస్యంగా గోవధ జరుగుతోందని, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 1950 నాటి పశువుల చట్టాన్ని అమలు చేశామని, ఈ విషయంలో హైకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని తెలిపారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసం, సంతృప్తికి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనం: దేవినేని ఉమా

- రాజమండ్రిలో కూటమి విజయభేరి.. ప్రజల మద్దతు కూటమికే
- శ్యామల సెంటర్ నుంచి కోటగుమ్మం వరకు హోరెత్తిన కూటమి ర్యాలీ
- ప్రతి డివిజన్‌లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి

రాజమహేంద్రవరం:
నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్



రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రాజమండ్రిలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. శ్యామల సెంటర్ నుంచి కోటగుమ్మం వరకు సాగిన ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజమహేంద్రవరం మేయర్ అభ్యర్థి రేలంగి శ్రీదేవి తదితర కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసం, సంతృప్తికి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. గత ప్రభుత్వ విధ్వంసక పాలనకు భిన్నంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం నుంచి మౌలిక సదుపాయాల కల్పన వరకు, యువతకు ఉపాధి అవకాశాల నుంచి రైతుల సంక్షేమం వరకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో భరోసా నింపుతున్నాయన్నారు. ఈ ప్రజాభిమానమే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు లభించిన ఘన విజయాలకు పునాదిగా నిలిచిందని వివరించారు. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి విజయం తథ్యం. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న ఐక్యత, ప్రజల ఆశీస్సులు కూటమికి కొండంత బలమని ధీమా వ్యక్తం చేశారు. రాజమండ్రి నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి సదుపాయాలు కల్పించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో వ్యక్తిగత విభేదాలకు, చిన్నచిన్న మనస్పర్థలకు తావివ్వకుండా మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు.

పెంచిన తల్లినే కడతేర్చిన కసాయి కొడుకు!

- నిందితుడికి జీవిత ఖైదు.. రూ.5 వేల జరిమానా విధించిన అనంతపురం కోర్టు

అనంతపురం నవంబర్ 23 అనంత జనశక్తి న్యూస్

అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసిన తల్లి రుణం తీర్చాల్సిన కొడుకు.. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఆమె ప్రాణాలనే తీశాడు. పెంచుకున్న తల్లిని హత్య చేసిన కేసులో నిందితుడు చల్లా మనోజ్‌కుమార్‌కు అనంతపురం నాలుగో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సోమవారం (నవంబర్ 23) తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ.5 వేల జరిమానా కూడా విధించింది.

విద్యుత్ సరఫరా నిలిచిన సమయంలో దాడి

2020 డిసెంబర్ 2న ఆస్తి వివాదాల నేపథ్యంలో పెంచుకున్న తల్లిని హత్య చేసేందుకు మనోజ్‌కుమార్ కుట్ర పన్నాడు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ఇంటి వద్ద బాధితురాలిపై ఆయుధంతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె పది రోజుల అనంతరం మృతి చెందింది. అయితే, హత్యాయత్నం జరిగిన సమయంలో బాధితురాలు తన అన్న రామదాసు, తమ్ముడు శీన, పెంచుకున్న కుమారుడు మనోజ్‌పై ఫిర్యాదు చేసింది.

15 మంది సాక్షులతో నేరం రుజువు

ఈ ఘటనపై అనంతపురం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో మొత్తం 15 మంది సాక్షులను న్యాయస్థానం విచారించింది. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. వీరాంజనేయులు వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల ఆధారంగా నేరం రుజువు కావడంతో నిందితుడు చల్లా మనోజ్‌కుమార్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ అనంతపురం IV అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు

జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసు విచారణ, కోర్టు పర్యవేక్షణ కొనసాగింది. సాక్షులను సకాలంలో న్యాయస్థానానికి హాజరుపరిచి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన DCRB/కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సీఐ ఎస్. మురళీకృష్ణ, అనంతపురం రెండో పట్టణ సీఐ పుల్లయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్ఐ మారన్న, పర్యవేక్షణలో పనిచేసిన ఏఎస్ఐ శౌరెడ్డి, ప్రాసెస్ కానిస్టేబుల్ ఎం. కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఎన్విడియా సీఈవోగా జెన్సన్ హువాంగ్ రీఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు జెన్సన్ హువాంగ్ తిరిగి ఎన్విడియా సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయన నాయకత్వంపై బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే సోమవారం (నవంబర్ 23) అమెరికా స్టాక్ మార్కెట్ ప్రారంభం కాగానే ఎన్విడియా షేర్లు ఏకంగా 34 శాతానికి పైగా ఎగబాకాయి.

"ఎన్విడియాను ముందుకు నడిపించడానికి జెన్సన్ హువాంగ్ సరైన వ్యక్తి," అని బోర్డు తన ప్రకటనలో స్పష్టం చేసింది. సీఈవోతో పాటు కంపెనీ ప్రెసిడెంట్, బోర్డు సభ్యుడిగా కూడా ఆయన నియామకం తక్షణమే అమల్లోకి వచ్చింది. వరుస సమావేశాల తర్వాత హువాంగ్ నిజాయతీ, నాయకత్వ సామర్థ్యంపై డైరెక్టర్లు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.

జాతీయ భద్రతకు ముప్పు లేదన్న బోర్డు

జెన్సన్ హువాంగ్ పునరాగమనంపై అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి అందిన సమాచారాన్ని ఎన్విడియా బోర్డు పరిగణనలోకి తీసుకుంది. ఆయన తిరిగి బాధ్యతలు చేపట్టడం వల్ల దేశ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని నిర్ధారించుకున్న తర్వాతే బోర్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఓటు వేశారు. అయితే, తాము సంప్రదించిన ప్రభుత్వ అధికారుల పేర్లను గానీ, వారు బోర్డుకు చెప్పిన వివరాలను గానీ ఎన్విడియా వెల్లడించలేదు.



ట్రంప్ హర్షం.. మూడు రోజుల క్రితమే సూచన

ఎన్విడియా బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. "ఎన్విడియా బోర్డు సరైన, సముచితమైన నిర్ణయం తీసుకుంది. జెన్సన్ తిరిగి ఎన్విడియాలోకి రావడం వల్ల జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని భావించడానికి అమెరికా ప్రభుత్వానికి ఎలాంటి కారణం కనిపించడం లేదు" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. హువాంగ్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మూడు రోజుల క్రితమే ట్రంప్ బహిరంగంగా ఎన్విడియాకు సూచించారు. "ప్రపంచంలోని అత్యంత మేధావులలో జెన్సన్ ఒకరు. ఆయనకు రెండో అవకాశం ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను" అని ట్రంప్ అప్పట్లో వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు చేసిన మూడు రోజుల్లోనే ఎన్విడియా బోర్డు సానుకూల నిర్ణయం తీసుకోవడంతో మదుపర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది.

మోదీతో నేపాల్ ప్రధాని బాలేన్ షా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ద్వైపాక్షిక చర్చల అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ''పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ద్వైపాక్షిక పర్యటనపై భారత్‌కు వచ్చిన నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు స్వాగతం పలకడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. కొన్ని నెలల కిందట ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా ఆయన ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించినప్పుడే ఆయన దార్శనికత, దూరదృష్టి ఏమిటో మాకు స్పష్టంగా తెలిసింది. కొన్ని గంటలు జరిగిన మా చర్చల్లో నేపాల్ భవిష్యత్తు పట్ల, భారత్‌నేపాల్ సంబంధాల పట్ల ఆయనకున్న స్పష్టమైన విజన్, నిబద్ధతను నేను గమనించాను'' అని పేర్కొన్నారు.

భారత్, నేపాల్ కేవలం పొరుగు దేశాలు మాత్రమే కాదని, లోతైన నమ్మకం, స్నేహ బంధంతో ముడిపడి ఉన్నాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ''మేము ఒకే విధమైన ఆకాంక్షలు, సవాళ్లను పంచుకుంటాం.. కష్ట సమయాల్లో ఒకరికొకరు అండగా నిలుస్తాం. నేపాల్ వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం'' అని ఆయన అన్నారు. ''నేపాల్ పునర్నిర్మాణం, అభివృద్ధికి మద్దతుగా 24,000 కోట్ల నేపాలీ రూపాయల విలువైన అభివృద్ధి సహకార ప్యాకేజీని మేము ప్రకటిస్తున్నాం'' అని మోదీ తెలిపారు.

ఈ ఆర్థిక సహాయం మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు, సమాజాల పునర్నిర్మాణానికి, ఇళ్లు, జీవనోపాధి కోల్పోయిన ప్రజలను ఆదుకోవడానికి ఉపయోగపడుతుందని ప్రధాని తెలిపారు. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదల్లో 1,500 మంది మరణించగా, 5,200 మందికి పైగా గల్లంతయ్యారు.

చాలా సంవత్సరాలుగా నేపాల్‌కు పెట్రోలియం ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాల సరఫరాలో భారత్ నమ్మకమైన భాగస్వామిగా ఉందని ప్రధాని గుర్తు చేశారు. ''మా 'పొరుగు దేశాలకు మొదటి ప్రాధాన్యత విధాన స్ఫూర్తికి అనుగుణంగా, ఈ ఏడాది చమురు సరఫరాకు సంబంధించి తీవ్రమైన సవాళ్లు ఎదురైనప్పటికీ, నేపాల్‌కు ఇంధనం, ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాను మేము కొనసాగించాం'' అని చెప్పారు.

బాలేంద్ర షా తన రెండు రోజుల అధికారిక పర్యటనలో భారత్ అందించిన ఆతీథ్యాన్ని ప్రశంసించారు. నేపాల్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోదీని ఆయన ఆహ్వానించారు. భారత్, నేపాల్ మధ్య ఉన్న లోతైన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ.. తమ హృదయపూర్వక సంబంధాలను మాటల్లో వర్ణించలేమని షా అన్నారు. కష్ట సమయాల్లో, విపత్తు తర్వాత భారత్ అందించిన సహాయానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు; ఇది రెండు పొరుగు దేశాల మధ్య ఉన్న సంఘీభావం, పరస్పర విశ్వాసం, సహకార స్ఫూర్తిని చాటిచెబుతోందని ఆయన అన్నారు.

''నేపాల్, భారత్ మధ్య సంబంధాలు హిమాలయాలంత దృఢంగా, సముద్రమంత విశాలంగా ఉన్నాయి. మా సాన్నిహిత్యం ఎంత లోతైనదంటే కేవలం మాటలు దానిని వర్ణించలేవు. ఒక నమ్మకమైన పొరుగు దేశంగా, ప్రకృతి వైపరీత్యాలు, కష్ట సమయాల్లో భారత్ ఎల్లప్పుడూ మొదటి స్పందనదారుగా నిలుస్తోంది. ఇందుకు భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను'' అని ఆయన అన్నారు.

మోదీ, బాలెన్ షా మధ్య జరిగిన ద్వైపాక్షిక భేటీలో సివిల్ సర్వీస్ సామర్థ్య శిక్షణ, అంతరిక్ష పరిశోధన, ఆరోగ్యం, వైద్యం, పట్టణాభివృద్ధి, ఆయుర్వేదం, సాంప్రదాయ వైద్యం వంటి రంగాలకు సంబంధించి ఇంధన ప్రాజెక్టులను సంయుక్తంగా ప్రారంభించడంతో పాటు కొత్త ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. ఇది భారత్‌నేపాల్ సహకారాన్ని మరింత బలోపేతం చేసింది.

నేపాల్ భారత్‌తో బహిరంగ సరిహద్దును (ఓపెన్ బోర్డర్) పంచుకుంటుంది, దీనివల్ల ప్రజలు పాస్‌పోర్ట్‌లు లేదా వీసాలు లేకుండానే రాకపోకలు సాగించవచ్చు. ఈ హిమాలయ దేశంపై భారత్‌కు సాంప్రదాయకంగా గణనీయమైన ప్రభావం ఉన్నప్పటికీ, సరిహద్దు వివాదాలు, రాజకీయ జోక్యం ఆరోపణల వల్ల గతంలో సంబంధాలు దెబ్బతిన్నాయి.

మరోవైపు, ఇటీవలి సంవత్సరాలలో విమానాశ్రయాలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడం ద్వారా చైనా నేపాల్‌లో తన ఉనికిని విస్తరించుకుంది. నేపాల్‌లో చైనా ప్రభావం పెరుగుతున్నప్పటికీ, భూపరివేష్టిత దేశమైన నేపాల్ ఇంధనం, ఇతర నిత్యావసర సరఫరాల కోసం ఇప్పటికీ భారత్‌పైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అదే సమయంలో, ఇరు దేశాల మధ్య ఇంధన సంబంధాలు పరస్పర ప్రయోజనకరంగా మారాయి; భారత్ ప్రస్తుతం నేపాల్ నుంచి సుమారు 1,200 మెగావాట్ల విద్యుత్తును దిగుమతి చేసుకుంటోంది.

గెలిచినా, ఓడినా ఎన్నికల
లెక్కలు ఇవ్వాల్సిందే..

అమరావతి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

ఏపీ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరికీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పునేఠా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 99 మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల ఎన్నికల బరిలో నిలిచిన ప్రతి అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చుల వివరాలను డిసెంబర్ 18వ తేదీలోగా తప్పనిసరిగా అందించాలని ఆయన తెలియజేశారు. గడువులోగా లెక్కలు అందించని వారిపై కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతీ అభ్యర్థి ఖర్చుల వివరాలను అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ అభ్యర్థి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకపోయినా ఆ విషయాన్ని తెలుపుతూ 'నిల్' అకౌంట్ వివరాలను నిర్దేశిత ఫార్మాట్‌లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు పెట్టిన ప్రతి పైసాకు సంబంధించిన బిల్లులు, రసీదులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లను సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్ లేదా జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాల్సి ఉంటుంది.

మూడేళ్ల పాటు అనర్హత వేటు...

నిర్దేశించిన గడువులోగా ఎన్నికల ఖర్చుల వివరాలు సబ్మిట్ చేయని అభ్యర్థులపై ఎన్నికల సంఘం చట్టం ప్రకారం మూడేళ్ల పాటు అనర్హత వేటు పడుతుందని SEC పునేఠా స్పష్టం చేశారు. దీనివల్ల వారు వచ్చే మూడేళ్ల పాటు రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికల్లోనైనా పోటీ చేసే అర్హతను కోల్పోతారు. ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు సైతం గడువులోగా ఖర్చుల లెక్కలు చూపించకపోతే వారు తమ పదవులను కోల్పోవడంతో పాటు, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ కూడా కోల్పోతారని కమిషనర్ హెచ్చరించారు.



ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల రూల్స్ ప్రకారం ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోపు అభ్యర్థులు తమ ఖర్చుల రిపోర్టులను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఇది దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా తక్షణమే తమ ఖర్చుల లెక్కలను సిద్ధం చేసుకుని అధికారులకు సబ్మిట్ చేయాలని ఎన్నికల కమిషన్ సూచించింది.



గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు.

- ఈదుల ముష్టురు గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేయండి.

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్.

- సర్పంచ్ అభ్యర్థి సాకే ఈశ్వరమ్మకు మద్దతుగా బీఎస్పీ నాయకుల ఇంటింటి ప్రచారం.

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్ :

ఈదుల ముష్టురు గ్రామపంచాయతీలో బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకే ఈశ్వరమ్మగారికి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి గ్రామస్తులను కలిసి తమకు ఒక్క అవకాశం కల్పించాలని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ..... ఈదుల ముష్టురు గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి జరగాలంటే ప్రజలు మార్పును కోరుకోవాలని, గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థి సాకే ఈశ్వరమ్మకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని, ప్రతి వార్డుకు సమాన అభివృద్ధి అందేలా పనిచేస్తామని తెలిపారు.సాకే ఈశ్వరమ్మ గారిని సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి, ఫిల్టర్ చేసిన శుద్ధ తాగునీటిని ఉచితంగా అందించేందుకు కృషి చేస్తామని, గ్రామంలోని ప్రధాన రహదారులతో పాటు లింక్ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులను ఆరు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదేవిధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సహకరిస్తామని, చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, మహిళలు, వృద్ధులు, పేదలు, దళిత బహుజన కుటుంబాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు తమకు ఒక్క అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తామని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్, పార్థసారథి,బహుజన నాయకులు మంజుల నరేంద్ర, మేకల రమేష్, నరసింహులు, ఈదుల ముష్టురు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.ఉంగరం గుర్తుకే మన ఓటు! గ్రామ అభివృద్ధే మన లక్ష్యం!

పుట్టపర్తి మున్సిపాలిటీలో కొత్త పాలనకు శ్రీకారం!



చైర్మన్‌గా మేకల ఈశ్వర్ ప్రమాణ స్వీకారం.. కొలువుదీరిన నూతన పాలకవర్గం

పుట్టపర్తి రూరల్, నవంబర్ 23 (అనంత జనశక్తి న్యూస్

పుట్టపర్తి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపల్ కార్యాలయంలో నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీంతో పుట్టపర్తి మున్సిపాలిటీలో కొత్త పాలనకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లయింది.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో సువర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మేకల ఈశ్వర్, వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్ల చేత ఆర్డీవో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసి పాలనా బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గంపై పట్టణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడం వంటి అంశాలపై కొత్త పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు ఆశిస్తున్నారు.కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టడంతో పుట్టపర్తి అభివృద్ధి ఏ దిశగా సాగనుంది? ప్రజా సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారు? అన్నది ఇప్పుడు పట్టణంలో ఆసక్తికర చర్చగా మారింది. కొత్త పాలనతో పట్టణానికి అభివృద్ధి దిశగా కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

- ఎమ్మెల్యే సమక్షంలో ఉల్లంగుల శ్రీనివాసులు చేరిక

- అవినాష్ సమక్షంలో తిప్పేష చేరిక

కళ్యాణదుర్గం నవంబర్ 23 అనంత జనశక్తి న్యూస్

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది..నేడు కళ్యాణదుర్గం మండలం హులికల్లు గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు ఉల్లంగుల శ్రీనివాసులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు..మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య యువ నాయకుడు తిప్పేష స్థానిక నాయకుల ఆధ్వర్యంలో యువ నాయకుడు దేవినేని అవినాష్ సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు..



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

– పీఏసీఎస్ నూతన చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే జీఎంఆర్

హైదరాబాద్ నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్



రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పేర్కొన్నారు. కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో నూతనంగా నియమితులైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ ఎన్. వెంకటేష్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసి లక్షలాది రైతు కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించిందన్నారు. వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీలు, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా యంత్రాలు, పరికరాలు, విత్తనాలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి రైతుకు వివరించాలని సూచించారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రభుత్వ సబ్సిడీలు అర్హులైన ప్రతి రైతుకు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి పదవులు కల్పిస్తున్నామని, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

కోయిల్‌సాగర్ తాగునీటిపై స్పష్టత

కోయిల్‌సాగర్ తాగునీటి అంశంపై మాజీ ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలపై స్పందించిన జీఎంఆర్.. 2017 అక్టోబర్ 30న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోప్రకారమే హన్వాడ, కోయిలకొండ, ధన్వాడ, కోస్గి తదితర మండలాలకు తాగునీరు సరఫరా అవుతోందని తెలిపారు. తాము కొత్తగా ఎలాంటి జీవో తీసుకురాలేదని స్పష్టం చేశారు.అనంతరం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

హైదరాబాద్ నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

తెలంగాణలోని విద్యార్థులు, ఉద్యోగులకు ముఖ్యమైన సమాచారం. కార్తీక పౌర్ణమి, సిక్కుల గురునానక్ జయంతి సందర్భంగా నవంబర్ 24 (మంగళవారం) రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సాధారణ సెలవు ప్రకటించారు.ప్రైవేట్ పాఠశాలలకు కూడా సెలవు ఉండనుంది.

ఏపీలో మాత్రం ఆప్షనల్ హాలిడే!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పండుగలను ఆప్షనల్ హాలిడేగా ప్రకటించింది. దీంతో సెలవు ఇవ్వాలా వద్దా అనే విషయాన్ని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా దీఈవోలు నిర్ణయించనున్నారు.

ఒకే రోజు రెండు పర్వదినాలు..

సిక్కు మత స్థాపకుడు గురునానక్ దేవ్ జీ 1469లో కార్తీక పౌర్ణమి రోజున జన్మించినట్లు చరిత్ర చెబుతోంది. అందుకే ఈ రోజుకు హిందువులు, సిక్కుల సంప్రదాయాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.తెలంగాణలో నేడు స్కూళ్లకు సెలవు కావడంతో విద్యార్థులకు మరో రోజు సెలవు లభించనుంది.



భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు

-ఘనంగా పూజలు.. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

ఆత్మకూరు, నవంబర్ 23 (అనంత జనశక్తి):

ఆత్మకూరులో శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యసాయి నీటి సరఫరా కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సత్యసాయి కార్మికులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తితో నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయి బాబా సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ వేడుకలను భక్తి వాతావరణంలో జరుపుకున్నారు.జయంతి వేడుకలను పురస్కరించుకుని పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సేవ, ప్రేమ, మానవత్వం అనే సత్యసాయి బాబా సందేశాలను స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా ముగిశాయి.

నందమూరి బాలయ్యతో భేటి అయిన పరిటాల శ్రీరామ్

- బాలయ్య ఆశీర్వాదం తీసుకున్న జడ్పీ ఛైర్మన్ శ్రీరామ్

- ధర్మవరం మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో శ్రీరామ్

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలన్న శ్రీరామ్



హిందూపురం నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్

శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ ఛైర్మన్ పరిటాల శ్రీరామ్ సోమవారం జిల్లాలో బిజీ బిజీగా పర్యటించారు. ఉదయం హిందూపురంలో ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణతో భేటి అయ్యారు. హిందూపురంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా పరిషత్ పీఠాన్ని అధిరోహించిన సందర్భంగా బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు అందుకున్నారు.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల బలోపేతం, స్థానిక సంస్థల పనితీరుపై ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. నూతన బాధ్యతలలో పరిటాల శ్రీరామ్ విజయవంతంగా రాణించాలని బాలకృష్ణ ఆకాంక్షించారు.అనంతరం ధర్మవరం చేరుకున్న పరిటాల శ్రీరామ్, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ వేడుకలో మంత్రి సత్యకుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పరిశే సుధాకర్‌కు, నూతన వార్డు కౌన్సిలర్లందరికీ పరిటాల శ్రీరామ్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం ఓటర్లు కూటమిపై ఉంచిన విశ్వాసానికి తగినట్లుగా పరిపాలన సాగాలని సూచించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదలపై కొత్త పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లా పరిషత్ నిధుల సహకారంతో ధర్మవరం ప్రాంత ప్రగతికి తన వంతు తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ పురపాలికగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం కూటమి శ్రేణులు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి నూతన జడ్పీ ఛైర్మన్ పరిటాల శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పంచాయతీ నామినేషన్లు

ఎస్పీ ఆదేశాలతో పటిష్ట పోలీసు బందోబస్తు.. డ్రోన్లతో నిరంతర నిఘా

అనంతపురం నవంబర్ 23అనంత జనశక్తి

జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది.జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నామినేషన్ల కేంద్రాల వద్ద విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలు, నామినేషన్ల కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పోలీసు బందోబస్తుతో పాటు డ్రోన్లను వినియోగించి భద్రతా పరిస్థితులను పరిశీలించారు.నామినేషన్ల దాఖలు సందర్భంగా అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలు పాటించేలా పోలీసులు అవగాహన కల్పించారు. కేంద్రాల వద్ద గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు.ముందస్తు భద్రతా చర్యలు, నిరంతర పోలీసు పర్యవేక్షణతో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసులకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ పి. జగదీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల తదుపరి దశలు కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు కొనసాగిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.



పంటల బీమా జాబితాలను ఈక్రాప్ వివరాలతో సరిచూడాలి

అర్హులు, అనర్హుల జాబితాలను ఆన్‌లైన్‌లో పంపించాలి

అనంతపురం, నవంబర్ 23 అనంత జనశక్తి న్యూస్

రబీ 202425, ఖరీఫ్ 2025 సీజన్లకు సంబంధించి రైతుల పంటల బీమా వివరాలను ఈక్రాప్ నమోదులతో సరిచూసి అర్హులు, అనర్హుల జాబితాలను సిద్ధం చేసినట్లు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తెలిపారు. ఈ వివరాలను ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారులకు పంపించాలని అధికారులను ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రబీ 202425, ఖరీఫ్ 2025 పంటల బీమా వివరాలను ఈక్రాప్ నమోదులతో సరిపోల్చి అర్హతలను పరిశీలించారు. ఇప్పటికే అర్హులైన, అనర్హులైన రైతుల జాబితాలను గుర్తించిన నేపథ్యంలో వాటిని కమిటీ సభ్యుల సిఫార్సుల మేరకు పరిశీలించి, తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, ఎన్ఐసీ డీఐఓ భారతి, సీపీఓ బాలాజీనాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మారుతి శ్రీనివాసులు, బీమా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాసములన్నింటిలో కార్తీక మాసము విశిష్టమైనది

- హరిహరులకు ప్రీతికరమైనది కార్తీక మాసం
- ఏ అభిషేకం చేస్తే ఏ ఫలితం వస్తుంది
- ఏ రోజున ఏ దేవుడికి అభిషేకం చేయాలి
- కార్తీక స్నానం పుణ్యాన్ని ప్రసిదిస్తుంది
- కార్తీక దీపం జీవితంలో వెలుగులు నింపుతుంది



యాడికి, నవంబర్ 23, అనంత జనశక్తి న్యూస్ : మాసములన్నింటిలోకి కార్తీక మాసము చాలా విశిష్టమైనది.కార్తీకమాసము చాలా ప్రత్యేక ఉన్నది. సమానమైన మాసము లేదు. విష్ణు దేవునితో సమానమయిన దేవుడు లేడు. గంగతో సమానమగు తీర్థము లేదు అని చెప్పబడినది. తెల్లవారుజామునే నిద్రలేవడం, ప్రవహిస్తూ ఉన్నటువంటి నీళ్లలో స్నానాన్ని చేయడం, బోళాశంకరునికి నిత్యమూ రుద్రాభిషేకం చేయడం, నుదుట విభూతినీ మెడలో రుద్రాక్షల్నీ- లేదా- తులసి పూసల్ని ధరించండం రోజుకి ఒక పూట మాత్రమే భుజించడం, ఉసిరిక చెట్టు నీడలో వనభోజనాలు చేయడం...ఒకటేమిటి? ఇలా ఎన్నెన్నో సంప్రదాయాలని మూటగట్టుకుని తెచ్చింది పవిత్రమైన ఈ కార్తీకమాసం. ఈ కార్తీక మాసంలో చేసే వ్రతములలో ముఖ్యమైనవి కార్తీకస్నానం, ఉపవాసము, కార్తీకదీపము.



కార్తీకస్నానం :

కార్తీక మాసమంతా తెల్లవారుజామున లేచి కృత్తికా నక్షత్రం అస్తమించేలోగానే నదులలో గాని తటాకాలలో గాని అలాంటివి అందుబాటులేనప్పుడు ఇంట్లోని స్నానాల గదిలో అయినాసరే, తలస్నానం చేయాలి. అప్పుడే అది కార్తీక స్నానం అవుతుంది.

ఈ విధంగా నియమంతో స్నానంచేసి శివుడినిగాని, విష్ణువునుగాని, లేదా మరే దైవాన్నైనా సరే ధ్యానించడం వలన, అర్ఘ్యాదులు ఇవ్వడం వలన కురుక్షేత్రం, గంగానది, పుష్కరతీర్థాలలో స్నానం చేసిన ఫలితం లభిస్తుంది. సర్వపాపాలు నశించి పుణ్యఫలితాలు అందుతాయి.

కార్తీకమాసంలో పగలంతా ఉపవాసం చేసి రాత్రి భోజనం చేయాలనేది ఒక నియమం. దీనినే 'నక్తమ్' అంటారు. పగలంతా నిరాహారంగా ఉండలేనివారు పాలవంటి ద్రవపదార్థాన్నిగాని, పండువంటి ఘనపదార్థాన్నిగాని స్వీకరిస్తూ రాత్రివేళ చంద్రదర్శనం చేసుకుని, దీపారాధన చేసుకుని భోజనం చేయాలి.



దీపారాధన :

కార్తీకమాసంలో దీపారాధన చేయడం మహామహిమోపేతమైనది. శివాలయంలోగాని, ఇంట్లోనైనాసరే ప్రాతఃకాలం, సాయంకాలం దీపారాధన చేయడం దైవానుగ్రహం లభ్యమయ్యే విధానం. ఎవరైనాసరే, తెలిసిగాని, తెలియకగాని, ఎక్కడైనా సరే కార్తీకమాసంలో దీపం పెడితే చాలు వారి సర్వవిధ పాపాలు హరింపవేస్తుంది. జ్ఞానం, మోక్షం, ఇహమున శ్రేయస్సు, శుభఫలితాలు కలుగుతాయి. కార్తీకదీప దానంవల్ల నరకప్రాప్తి నివారణ కలుగుతుంది. ఈ మాసములో దీపారాధన స్త్రీలకు విశేష ఫలప్రదము.

దీపం దానమిచ్చుట, బంగారము, నవధాన్యములు గాని, అన్నదానముగాని, శయ్య (మంచం) దానమిచ్చుట వలన స్త్రీలకు ఐదోతనము వృద్ధియగుటేగాక, మంగళప్రదము సౌభాగ్యకరముగా చెప్పబడినది. సూర్యాస్తమయం అయిన వేంటనే సంధ్యాదీపం వెలిగించుట ముగ్గుపెట్టి ఇంటిముందు దీపం పెట్టుట, తులసి కోటలో దీపము పెట్టుట, తులసి పూజ, గౌరీపూజ చేయుట వలన ఆర్థిక బాధలు తొలగును.

కార్తీకమాసములో కొన్ని వస్తువులు నిషేధించడమైనది. అవి వాడరాదు. ఇంగువ, పెద్ద ఉల్లి, వెల్లుల్లి, ముల్లంగి దుంప, గుమ్మడి కాయ, తీయగుమ్మడి, నువ్వులు నిషిద్ధముగా చెప్పబడినవి. ఈ మాసమున మాంసాహారం భుజించుట నిషిద్ధము. పగటిపూట ఆవుపేడతో అలికి, పద్మములతో ముగ్గులు పెట్టి, రంగు రంగుల రంగవల్లిపై కార్తీకదీపం పెట్టి, కార్తీక పూరాణము చదివిన వారికి, వినినవారికి ఏడు జన్మలవరకూ వైధవ్యం కలగదని కార్తీక పురాణము చెపుతున్నది.

ఇవి చేస్తే మంచిది:

ఈ మాసంలో చేసే స్నాన దాన జపాల వల్ల అనంతమైన పుణ్యఫలాలా ప్రాప్తిస్తాయి. అయితే అలా రోజు చేయలేని వారు కనీసం ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ,సోమవారాలలో లేదా ఒక్క పూర్ణిమ, సోమవారంరోజైనా నియమనిష్టల తో ఉపవాసం ఉండి,గుడికి వెళ్ళి దీపం వెలిగిస్తే లభిం చే పుణ్యఫలాన్ని వర్ణిం చడం తన వల్ల కాదని బ్రహ్మా చెప్పాడు. కార్తీక పౌర్ణమినాడు పగలంతా ఉపవాసముండి రుద్రాభిషేం చేయించి శివాలయంలో సమస్త పాపాలు భస్మీపటలమై ఇహలోకంలో సర్వసౌఖ్యాలను అనుభవించి అంత్యంలో పుణ్యలోకాలు పొందుతారని కార్తీక పురాణంలోని అనేక గాథలు, ఇతి వృత్తాలు, ఉదాహారణలను బట్టి తెలుసుకోవచ్చు.

ఇవి చేయరాదు:

తామనం కలిగించే ఉల్లి, వెల్లుల్లి, మధ్యం, మాంసం జోలికి పోరాదు.ఎవ్వరికీ ద్రోహం చేయరాదు.పాపపు ఆలోచనలు చేయకూడదు.దైవ దూషణ తగదు.దీపారాధనలకు తప్ప నువ్వుల నూనె ఇతరాత్ర అవసరాలకు ఉపయోగించరాదు. మినుములు తినకూడదు. నలుగుపెట్టుకుని స్నానం చేయరాదు.కార్తీక వ్రతం పాటించేవారు ఆ వ్రతం చేయని వారి చేతి వంట తినరాదు.



అభిషేకాల ఫలితాలు :

ఆలయాల్లో జరిగే అభిషేకాలకు వస్తువుల్ని, వివిధ పదార్థాలను సమర్పించుకునే వారికి సకల సంపదలు చేకూరుతాయని విశ్వాసం.

1. నువ్వుల నూనెతో అభిషేకం చేస్తే సుఖసంతోషాలు చేకూరుతాయి.
2. ఆవుపాలతో అభిషేకం చేయిస్తే ఆయుర్దాయం పెరుగుతుంది.
3. ఆవు పెరుగుతో అభిషేకం చేయిస్తే సంతాన వృద్ధి చేకూరుతుంది.
4. పంచదారతో అభిషేకం చేయిస్తే శత్రువులు నశిస్తారు.
5. విభూతితో అభిషేకం చేయిస్తే భోగభాగ్యాలు, మోక్షం సిద్ధిస్తుంది
6. శంఖంతో ద్వారా నీటితో అభిషేకం చేయిస్తే శత్రు భయం ఉండదు.
7. చందనం, పనీర్‌లను కలిపి అభిషేకం చేస్తే సిరిసంపదలు వెల్లివిరుస్తాయి.
8. కలశ జలంతో అభిషేకం చేస్తే కార్యానుసిద్ధి చేకూరుతుంది.
9. మామిడి పండుతో అభిషేకం చేయిస్తే అనుకున్న కార్యాల్లో విజయం సొంతమవుతుంది.
10. స్వర్ణాభిషేకం చేయిస్తే లాభాలు చేకూరుతాయి.
11. పంచామృతం (కలకండ, పంచదార, నెయ్యి, పండ్లు, తేనె)తో అభిషేకం చేయిస్తే అష్టైశ్వర్యాలు లభిస్తాయి.
12. కొబ్బరి బొండాంతో అభిషేకం చేస్తే కుటుంబంలో కలహాలుండవు.
12. చందనంతో అభిషేకం ద్వారా ఐశ్వర్యం చేకూరుతుంది
13. పచ్చిబియ్యం పిండితో అభిషేకం చేస్తే అప్పుల బాధ తీరిపోతుంది.
14. చక్కెర రసంతో అభిషేకం చేయిస్తే ఆరోగ్యం చేకూరుతుంది.
15. తేనెతో అభిషేకం సుఖసంతోషాలను ప్రసాదిస్తుంది.
16. అరటి పండుతో అభిషేకం సుఖమయ జీవితాన్ని ప్రసాదిస్తుంది.
17. అన్నంతో అభిషేకం చేస్తే రాజభోగాలు చేకూరుతాయి.
18. సుగంధ ద్రవ్యాలతో అభిషేకం సర్వసంతోషాలను ప్రసాదిస్తుంది.
19. నిమ్మరసంతో అభిషేకం చేస్తే పగ తీరుతుంది.

ఏ రోజున ఏ దేవుడికి అభిషేకం చేయాలి?

వినాయకుడు - ఆదివారం
పరమేశ్వరుడు - సోమవారం
సుబ్రహ్మణ్య స్వామి - మంగళవారం
విష్ణుమూర్తి - బుధవారం
గురు భగవానుడు. సాయి నాథునికి - గురువారం
అమ్మవారికి - శుక్రవారం
శ్రీ కృష్ణుడికి - శనివారం
నవగ్రహాలకు - ఆదివారం
దుర్గాదేవికి - మంగళవారం అభిషేకాలు చేయించాలని పురోహితులు చెబుతున్నారు. కావున భక్తులు కార్తీక మాసంలో నియమ నిష్టలతో ఉండి విష్ణు,శివుని కృపకు పాత్రులు కాలగని వేద పండితులు కోరారు.









ఆ పాత్ర చేయాలని చెప్తే దీపిక ఏడ్చేసింది: అనుపమ్ ఖేర్

నటుడు అనుపమ్ ఖేర్ ఓ ఆసక్తికర అనుభవాన్ని తాజాగా గుర్తు చేసుకున్నారు. దీపికా పదుకొణె నటన నేర్చుకునే రోజుల్లో ఎదురైన ఓ సంఘటనను ఆయన వెల్లడించారు. ఒక సాధారణ పనిని సహజంగా చేయలేక ఆమె తీవ్ర అసహనానికి గురయ్యారని, చివరకు కన్నీళ్లు పెట్టుకునేంత పరిస్థితి వచ్చిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

"మోడల్‌గా గుర్తింపు తెచ్చుకోవడంతో దీపిక చాలా పద్ధతిగా, హుందాగా ఉండేవారు. టీ కప్పు పట్టుకోవడంలోనూ ఆమెలో ప్రత్యేకమైన శైలి కనిపించేది. అయితే కొన్ని పాత్రలు పోషించేటప్పుడు ఆ హుందాతనం సహజత్వానికి ఇబ్బందిగా మారేది. నటనలో సహజత్వం ఎంత ముఖ్యమో అర్థమయ్యేలా ఓ రోజు ఆమెకు పనిమనిషి పాత్రను ఇచ్చాను. నేలను చీపురుతో ఊడ్చాలని చెప్పాను. ఆమె ఆ పనిని కూడా ఎంతో అందంగా,



హుందాగా చేశారు. వెంటనే మా ఇంట్లో పనిచేసే మహిళను పిలిచి అదే పని చేయమని అడిగా. మా పనిమనిషి ఎలాంటి నటన లేకుండా సహజంగా ఆ పని చేశారు. అది దీపికకు చూపించి వివరించాను" అని అనుపమ్ చెప్పుకొచ్చారు.

"సహజంగా చేసే వరకు అదే శిక్షణ కొనసాగిస్తానని దీపికకు చెప్పా. దాంతో మొదట ఆమె అసహనానికి గురయ్యారు. దాదాపు కన్నీళ్లు కూడా పెట్టుకున్నారు. అయితే, చివరకు ఆ పనిని అనుకున్న విధంగా చేసి చూపించారు. అనంతరం నాకు కృతజ్ఞతలు తెలిపారు" అని ఆయన పేర్కొన్నారు.

నటనలో రాణించాలంటే నిరంతరం సాధన చేయడంతో పాటు పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించే తెలివితేటలు కూడా ఉండాలని ఈ సందర్భంగా అనుపమ్ సూచించారు.

ఇక, 2007లో ఫరాఖాన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఓం శాంతి ఓం'తో దీపిక బాలీవుడ్‌లో కథానాయికగా పరిచయమయ్యారు.

అంతకుముందు ముంబయిలోని అనుపమ్ ఖేర్‌కు చెందిన 'యాక్టర్ ప్రిపేర్స్' నటనా శిక్షణ సంస్థలో మూడు నెలలపాటు ఆమె శిక్షణ తీసుకున్నారు.

కృత్రిమంగా నటించలేను... అందుకే విరామం!

వైవిధ్యమైన ప్రేమ కథల్ని ఎంచుకుంటూ గుర్తుండిపోయే పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు అందాల తార నిత్యా మేనన్. ఇప్పుడామె 'మిస్టర్ అండ్ మిసెస్ గ్రే' సినిమాతో రాబోతున్నారు. వచ్చే నెల 11న విడుదల కానుందీ చిత్రం. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య నటిగా తాను తీసుకునే విరామం గురించి మాట్లాడారు. "నా దృష్టిలో జీవితం అంటే కేవలం సినిమాలు మాత్రమే కాదు. దానికి మించి ఎన్నో విషయాలు తెలుసుకోవాల్సి ఉంటుంది. పని కేవలం దానిలో ఓ భాగమే. సినిమాల నుంచి విరామం తీసుకున్నప్పుడు ఇంట్లోనే ఉంటాను. ఆ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటాను. తరచూ నన్ను కొంతమంది సినిమాలకు ఎందుకింత విరామం తీసుకుంటున్నావని అడుగుతుంటారు. అందుకే ఎవరు అడిగినా ఆ బ్రేక్ నాకు అవసరమని చెబుతాను. నిజమైన పువ్వు తన పరిసరాల నుంచి చాలా గ్రహిస్తుంది. నేను కూడా అంతే. యంత్రంలా పనిచేయలేను. కృత్రిమంగా నటించలేను. పాత్రల భావోద్వేగాలు నా అంతరాత్మ నుంచి రావాలి. లేకపోతే ఎలా నటించగలను? తెరపై బాగా కనిపించడానికి చాలా సన్నాహాలు చేస్తాను. అందుకే కోలుకోవడానికి తిరిగి శక్తి పుంజుకోవడానికి నాకు సమయం కావాలి" అన్నారు.



వేసవి వినోదంగా 'శక్తి శాలిని'?

ప్రేమకథా చిత్రం 'సైయారా'తో తొలి ప్రయత్నంలోనే నటనలో పరిణతి చూపించి సినీ ప్రేమికుల్లో మంచి క్రేజ్ సంపాదించుకున్నారు కథానాయిక అనీత్ పడ్డా. ఇప్పుడామె ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'శక్తి శాలిని'. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. మడాక్ ఫిల్మ్ హారర్ యూనివర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విశాల్ జెత్వా కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర కబురు వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ఇటీవలే వార్తలొచ్చాయి. ఇప్పుడు ఈ సినిమా వేసవికి వినోదాన్ని పంచనుందని తెలిసింది. "విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక అంశాలతో పాటు సినిమాలోని ప్రతి అంశాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నారు. ఇది ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించే చిత్రంగా నిలుస్తుంద"ని బాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బెంగాలీ జానపద కథల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనీత్ ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం.

'మైసా' విడుదల వాయిదా.. కారణం ఇదే..

రష్మిక ప్రధానపాత్రలో, రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతోన్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'. అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై అజయ్, అనిల్ సయ్యపురెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమాకు సంబంధించి ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. నవంబరు 27న రిలీజ్ కానున్న ఈ మూవీని..

వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు.

"తెలుగు సినిమా సాంకేతికంగా రోజురోజుకీ కొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది. ఈ క్రమంలో ప్రేక్షకులకు అత్యుత్తమ థియేట్రికల్ అనుభూతిని అందించాలనే

లక్ష్యంతో 'మైసా'ని భారీ యాక్షన్ చిత్రంగా రూపొందిస్తున్నాం. ఈ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, అనుకున్న స్థాయిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో మూవీ



రిలీజ్‌ను వాయిదా వేస్తున్నాం కొత్త విడుదల తేదీని

త్వరలోనే వెల్లడిస్తాం. ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, మద్దతుకు

కృతజ్ఞతలు. 'మైసా' రిలీజ్ కోసం ఎక్కువ రోజులు వేచి చూడాల్సిన అవసరం ఉండదు" అని అందులో రాసుకొచ్చారు.

వెలింగ్టన్ టెస్టు డ్రా.. టీమ్‌ఇండియాలో గెలవాలనే పట్టుదల కనిపించలేదు: అశ్విన్

న్యూజిలాండ్, భారత్ మధ్య వెలింగ్టన్‌లో తొలి టెస్టు డ్రాగా ముగియడంపై టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ స్పందించాడు. ఈ మ్యాచ్‌లో ఫలితాన్ని సాధించడానికి అవసరమైన పట్టుదల, దృఢ సంకల్పం టీమ్‌ఇండియాలో తనకు కనిపించలేదని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. చివరి రోజు ఇంకా 16 ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను డ్రాగా ముగించడానికి అంగీకరించడాన్ని తప్పబట్టాడు. కివీస్ రెండో ఇన్నింగ్స్‌లో మిగిలిన ఐదు వికెట్లు తీసే అవకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ భారత్ విజయం కోసం ప్రయత్నాన్ని కొనసాగించి ఉండాల్సిందన్నాడు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 368 పరుగులు చేయగా.. భారత్ 720/9 (డిక్లేర్డ్) చేసి ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 120 ఓవర్లలో 239/5 స్కోరు చేసింది. తర్వాత ఇరుజట్లు డ్రాకు అంగీకరించాయి.

"మ్యాచ్ గెలవాలనే నమ్మకం టీమ్‌ఇండియా ఆటగాళ్లలో నాకు కనిపించలేదు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన ఒక విషయం ఉంది. ఆ పరిస్థితిలో మరో కెప్టెన్ గానీ, మరో బౌలర్ గానీ మీకు టెస్ట్ మ్యాచ్ గెలిపించేవారని నేను ఎప్పటికీ చెప్పను. కానీ, ప్రత్యర్థి జట్టుపై వీలైనంత ఎక్కువ ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాలి. డారిల్ మిచెల్ పదే పదే సైట్ స్క్రీన్‌ను సరిచేయడానికి ప్రయత్నిస్తూ సమయం వృథా చేయడాన్ని నేను గమనించాను. అతడు గిల్‌తోపాటు ఇతర భారత ఆటగాళ్లతో మాట్లాడాడు. నవ్వుతూ జోకులు వేశాడు. మేం క్రికెట్ ఆడుతున్నప్పుడు టీమ్‌ఇండియాలో ఇలాంటివి ఎప్పుడూ జరగలేదు. మేం పైచేయి సాధించినప్పుడు ఎంజాయ్ చేయడానికి సమయం కేటాయించుకునేవాళ్ళం. కానీ, ఫలితం కోసం పోరాడుతున్నప్పుడు ఎల్లప్పుడూ పోరాటానికి సిద్ధంగా ఉండేవాళ్లం. బ్యాటర్‌ను తన కంఫర్ట్ జోన్‌లోకి వెళ్లనివ్వకూడదు" అని అశ్విన్ పేర్కొన్నాడు.

తమ పేసర్లు ఐదోరోజు దాదాపు 50 ఓవర్ల పాటు బౌలింగ్ వేసి అలసిపోయారని, రెండో టెస్టు కేవలం మూడు రోజుల వ్యవధిలోనే ఆడాల్సి ఉండటంతో వారిపై ఎక్కువ భారం పెట్టకూడదని భావించి డ్రాకు అంగీకరించామని



కెప్టెన్ గిల్ అన్నాడు. పిచ్ నుంచి ఏమాత్రం సహకారం లేకపోవడంతో మరో 10 ఓవర్లు వేసినా ఫలితం ఇలానే ఉంటుందనే ఉద్దేశంతో డ్రా వైపు మొగ్గు చూపినట్లు తెలిపాడు. దీనిపై అశ్విన్ స్పందిస్తూ "టెస్టులు ఆడే ఆటగాళ్లు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలి. బుమ్రా అలసిపోయాడని భావిస్తే స్పిన్నర్లతో ఏడు ఓవర్లు వేయించి ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టి ఉంటే బాగుండేది. ఈ మ్యాచ్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించింది. కానీ విజయం దక్కలేదు. కేవలం ఆధిపత్యం చెలాయించినంత మాత్రాన టెస్ట్ మ్యాచ్ గెలవలేరు కదా" అని అన్నాడు.

ఆర్సీబీ రిటైన్ చేసుకుంటుందని అస్సలు ఊహించలేదు: యశ్ దయాళ్

ఐపీఎల్ 2027 సీజన్ కోసం ఇటీవల ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను ప్రకటించాయి. 2025లో టైటిల్ నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన పేసర్ యశ్ దయాళ్ ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రిటైన్ చేసుకుంది. ఆర్సీబీ తనను రిటైన్ చేసుకుంటుందని అస్సలు ఊహించలేదని యశ్ దయాళ్ పేర్కొన్నాడు. "ఇది నాకు చాలా పెద్ద విషయం. ఆర్సీబీ నన్ను రిటైన్ చేసుకుంటుందని అస్సలు ఊహించలేదు. ఆర్సీబీ నాపై నమ్మకం ఉంచింది. కాబట్టి బాగా రాణించడానికి నా వంతు కృషి చేస్తాను. నాకున్న అనుభవంతో వచ్చే సీజన్‌లో నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి నూటికి నూరు శాతం ప్రయత్నిస్తాను" అని యశ్ దయాళ్ తెలిపాడు.

లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో 2026 సీజన్‌కు యశ్ దయాళ్ దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ చిక్కులు తొలగిపోవడంతో మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో యూపీ తరపున ఆడుతున్నాడు. "సహజంగానే మన ఆటగాళ్లు ఆడుతుంటే టీవీలో మ్యాచ్‌లను చూస్తూ ఇంట్లో కూర్చోవడం బాధగానే అనిపిస్తుంది. కానీ ఫర్వాలేదు, ఇప్పుడు నేను ఆడగలను. నాకు క్రికెటే సర్వస్వం. గెలిచినా ఓడినా పర్వాలేదు. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడమే నా అంతిమ లక్ష్యం. నాకు ఇప్పుడు 28 ఏళ్లు. వీలైనంత త్వరగా భారత్‌కు ఆడాలనుకుంటున్నాను" అని ఆర్సీబీ పేసర్ వివరించాడు. ఐపీఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ తరపున ఎంట్రీ ఇచ్చిన



దయాళ్.. 2025లో ఆర్సీబీ జట్టులోకి వచ్చి కీలక బౌలర్‌గా మారాడు. మొత్తం 13 వికెట్లు తీసి ఆర్సీబీ కప్పు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.

ఆంధ్ర హ్యాట్రిక్.. అస్సాంపై అలవోక విజయం



ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఆంధ్ర హ్యాట్రిక్ గెలుపు నమోదు చేసింది. ఆదివారం ఎలీట్ గ్రూప్-సి పోరులో ఆ జట్టు అస్సాంపై 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. మొదట అస్సాం.. 7 వికెట్లకు 134 పరుగులే చేసింది. శిబ్‌శంకర్ రాయ్ (38), సాహిల్ జైన్ (31 నాటౌట్), నిహార్ డేకా (27) రాణించారు. నరసింహరాజు, సత్యనారాయణ రాజు, కేవీ శశికాంత్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. స్వల్ప ఛేదనలో హేమంత్ రెడ్డి (64; 25 బంతుల్లో 6×4, 5×6) చెలరేగడంతో ఆంధ్ర 11.4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. షేక్ రషీద్ (41 నాటౌట్), ప్రసాద్ (27) రాణించారు. ఆంధ్ర ఓపెనర్లు పవర్‌ప్లేలోనే 77 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌కు మెరుపు ఆరంభాన్నందించారు. హేమంత్ బౌటైనా ప్రసాద్ తోడుగా రషీద్ జట్టును గెలిపించాడు. 5 మ్యాచ్‌ల్లో ఆంధ్రకు ఇది నాలుగో విజయం. ఓ మ్యాచ్ ఓడింది.

స్పోర్ట్స్ న్యూస్

న్యూజిలాండ్‌లో టీమ్‌ఇండియాకు వీరాభిమాని.. ఆరు దశాబ్దాలుగా మ్యాచ్‌లకు హాజరు

సాధారణంగా ఏ జట్టుకైనా వారి సొంత దేశంలో వీరాభిమానులు ఉండటం సహజం. కానీ ప్రత్యర్థి జట్లకు వీరాభిమానులుగా ఉండటం చాలా అరుదు. న్యూజిలాండ్‌కు చెందిన ఓ క్రికెట్ అభిమాని ఈ కోవకే చెందుతాడు. న్యూజిలాండ్ ప్రభుత్వ మాజీ ఉన్నతాధికారి అయిన ఆంథోనీ బ్రౌన్‌కు టీమ్‌ఇండియా అంటే ఎంతో అభిమానం. ఈయనకు భారత మూలాలున్నాయి.
1968లో మన్సూర్ అలీఖాన్ పటౌడీ నాయకత్వంలో భారత జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. అప్పుడు కాలేజీ విద్యార్థిగా ఉన్న ఆంథోనీ టీమ్‌ఇండియా పట్ల ఆకర్షితుడై వీరాభిమానిగా మారిపోయారు. అప్పటినుంచి ఇప్పటివరకు అంటే దాదాపు ఆరు దశాబ్దాలుగా న్యూజిలాండ్‌లో భారత్ ఆడే ప్రతి టెస్టు మ్యాచ్‌ను స్టేడియానికి వచ్చి వీక్షిస్తున్నారు. ప్రస్తుతం 78 ఏళ్ల వయసున్న ఆంథోనీ బ్రౌన్.. వెలింగ్టన్‌లో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌ను స్టేడియంకు వచ్చి చూశారు. ఈ సంధ్భంగా ఆయన పలు విషయాలు పంచుకున్నారు. 1976లో ఓ మ్యాచ్ సందర్భంగా చల్లటి వాతావరణానికి భారత బౌలర్ మోహిందర్ అమర్‌నాథ్ ఎంతలా ఇబ్బందిపడ్డాడో వెల్లడించారు. అమర్‌నాథ్.. ఆ స్పెల్ తర్వాత ఆస్పత్రికి "1976 ఫిబ్రవరి లేదా మార్చి నెల అనుకుంటా. ఆ రోజు తీవ్రమైన చలి ఉంది. చాలా దారుణమైన వాతావరణం. నేను చూసిన క్రికెట్ మ్యాచ్‌లలో అదే అత్యంత చలితో కూడిన రోజు. ఉష్ణోగ్రత సుమారు రెండు డిగ్రీల వద్ద ఉండగా పైగా చల్లటి గాలులు ఇబ్బందిపెట్టాయి. ఆ వాతావరణంలో అమర్‌నాథ్ గాలికి ఎదురుగా దాదాపు 12, 13 ఓవర్లు బౌలింగ్ చేశాడు. వాతావరణం ఎంత చల్లగా ఉందంటే ఆ స్పెల్ తర్వాత అతడిని మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. చలితో తీవ్ర అనారోగ్యానికి గురవుతాడేమోనని ఆందోళన చెంది ఆసుపత్రికి తీసుకెళ్లారు" అని ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ఇన్నేళ్లుగా న్యూజిలాండ్‌లో అజారుద్దీన్, సచిన్ తెందూల్కర్, విరాట్ కోహ్లీ సెంచరీలు చేయడం చూశానని.. వెలింగ్టన్‌లో అజింక్య రహానె చేసిన శతకం మాత్రం తనకు ప్రత్యేకమైనదన్నారు. భారత్‌లో పనిచేసే ఛాన్స్ వచ్చినా.. ఆంథోనీ న్యూజిలాండ్ ప్రభుత్వంలో ఉన్నత స్థాయి అధికారిగా పనిచేసి ఆ తర్వాత చైనాలో న్యూజిలాండ్ రాయబారిగా వ్యవహరించారు. 2000వ దశకం ప్రారంభంలో భారతదేశానికి న్యూజిలాండ్ హై కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం లభించింది. కుటుంబ పరిస్థితుల కారణంగా ఆ బాధ్యతలను చేపట్టలేకపోయారు. తర్వాత ఆ నిర్ణయం పట్ల తాను బాధపడినట్టు తెలిపారు. తన ముత్తాత, అతడి సోదరులు 1850ల ప్రారంభంలో కోల్‌కతా నుంచి న్యూజిలాండ్‌కు వచ్చారని.. వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నానని ఆంథోనీ బ్రౌన్ పేర్కొన్నారు.
1968లో తొలిసారి పటౌడీ నేతృత్వంలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్‌ఇండియా నాలుగు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుని ఆతిథ్య జట్టుకు షాక్ ఇచ్చింది. భారత జట్టు విదేశీ గడ్డపై (ఆసియా వెలుపల) తొలి టెస్ట్ విజయం, తొలి విదేశీ టెస్ట్ సిరీస్ విజయాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది.

PRINTER, PUBLISHER AND OWNED BY SHANKARAGALLU VENKATESULU, AND PRINTED AT FLAT NO 402,4 FLOOR RADHAMADHAV NILAYAM,BESIDE SURYAVAMSHIGARDEN2,SURYAVAMSHI COLONY, PEDDA AMBERPET., RANGAREDDY, TELANGANA 501505. EDITOR : SHANKARAGALLU VENKATESULU. Printing Press M/S. TRIPURA PUBLICATIONS HOUSE NO.: 58518, REVENUE WARD NO: 05, ASHOK NAGAR COLONY, KAMAREDDY (TOWN & POST), MANDAL, TELANGANA 503111. Email: anantha janasakshi2019@gmail.com, Cell : 9533633213, RNI REGD NO : TGTEL/26/A4945